بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 8
సంచిక : 25-26
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

22-29 జూన్ 2023 క్రీ, శ. 03-10 జుల్ హజ్ 1444 హి,ఖ.
22-29 ఎహ్‌సాన్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحۡمَتِیۡ وَسِعَتۡ کُلَّ شَیۡءٍ ؕ
فَسَاَکۡتُبُہَا لِلَّذِیۡنَ یَتَّقُوۡنَ
وَیُؤۡتُوۡنَ الزَّکٰوۃَ وَالَّذِیۡنَ
ہُمۡ بِاٰیٰتِنَا یُؤۡمِنُوۡنَ (اعراف:157)

అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## ఒక వ్యక్తి నా సమాజంలో ఉన్నప్పటికి నా ఆకాంక్షకు అనుగుణముగా నడుచుకోక పోయినచో అతడు ఎండిపోయిన కొమ్మతో సమానం.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నేను ఒక పుస్తకాన్ని తయారు చేయబోతున్నాను. అందులో తమ ఉద్రేకాలను అదుపు చేసుకోలేని వారందరిని వేరు చేయబోతున్నాను. చిన్న చిన్న విషయాలకే తగాద పడుతుంటారు. ఉదా॥ ఒక వ్యక్తి ఫలాన వ్యక్తి 10 గజాల దూరం దూకినాడు అని పలికినచో రెండవ వ్యక్తి ఆ విషయంపై వాదోపవాదాలు చేస్తుంటాడు. ఇలా కొనసాగినచో అసూయలు ఏర్పడుతాయి. ఈర్ష్య, ద్వేషాలను దూరం చేయడం కూడ మహ్ది సంకేతంలో ఒకటి. కావున ఆ సంకేతం పూర్తి గావించ బడదా?. తప్పకుండా పూర్తి గావించబడుతుంది. మీరు ఎందుకు సహనాన్ని పాటించడం లేదు. వైద్య వ్యవహారంను చూడండి. ఎప్పటి వరకైతే జబ్బును పూర్తిగ బాగుచేయడం కుదురదో అప్పటి వరకు రోగి బాగుపడడు. నా ద్వారా ఇన్షా అల్లాహ్ ఒక సంస్కారవంతమైన సమాజం ఏర్పాటు చేయబడుతుంది. పరస్పరం ద్వేషించుకోవడానికి గలకారణాలేమిటి?. లోభితనం, ప్రదర్శనకారితత్వం, స్వార్థం, ఇతర ఉద్రేకాలు. నేను ఇప్పుడే చెప్పాను. నేను త్వరలో ఒక పుస్తకాన్ని తయారు చేయబోతున్నాను. అందులో తమను తాము అదుపు చేసుకోలేని వారిని, పరస్పరం ప్రేమానురాగాలతో, సోదరభావంతో వ్యవహరించని వారిని ఈ సమాజం నుండి వేరుచేస్తాను. ఇలాంటి తత్వంగల వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీలో ఉన్నత సుగుణాలను ప్రదర్శించని వారు కొన్ని రోజుల అథితులు మాత్రమే. ఇతరుల కారణంగా నేను ఏ విధమైన ఆరోపణలను ఎదుర్కొవాలనుకోవడం లేదు. ఒక వ్యక్తి నా సమాజంలో ఉన్నప్పటికి నా ఆకాంక్షకు అనుగుణముగా నడుచుకోక పోయినచో అతడు ఎండిపోయిన కొమ్మతో సమానం. ఆ కొమ్మను తోటమాలి కొట్టివేయకుండా ఏమి చేస్తాడు?. ఎండిన కొమ్మ ఇతర పచ్చని కొమ్మలతో కలిసి నీటిని త్రాగుతుంది కాని, అది ఆ కొమ్మును పచ్చగా చేసుకోలేదు. పైగా ఆ కొమ్మ మరొక కొమ్మను ఎండగొడుతుంది. అందుకే భయపడుము. స్వయముగా తమను చికిత్స చేసుకోనివారు ఎవరు కూడ నాతో ఉండరు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 458. ప్రచురణ 2018 ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ హుజైఫా రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు. "ఒక వ్యక్తి మరణించాడు. నీవు ఏమి చేసేవాడివి? అని అతడిని ప్రశ్నించడం జరిగింది. అందుకు అతడు నేను ప్రజలతో వ్యాపారం చేసేవాడిని. ధనవంతులకు అవకాశాన్ని కల్పించే వాడిని. పేదవారిని క్షమించేవాడిని అని సమాధానం ఇచ్చాడు.

హజ్రత్ అబూ మసూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు. నేను కూడ ఆ కథనాన్ని (హదీసను ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తన ఒంటెను కొనుగోలు చేయుమని విన్నవించు కున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఒంటెను కొనుగోలు చేయుమని ఆదేశించారు. అప్పుడు అనుచరులు మనకు అతని ఒంటె కంటే ఉమర్ యొక్క ఒంటె చాలా తక్కువ ధరకు లభిస్తుంది అని విన్నవించు కున్నారు. అందుకు ఆ వ్యక్తి హుజూర్ (స)తో " హుజూర్ (స) మీరు నాకు అధిక ధర ను చెల్లించినచో అల్లాహ్ కూడ మీకు అధిక సంపదను అందించును" అని అన్నాడు. అందుకు హుజూర్ (స) అతనికి ఆ మొత్తాన్నే చెల్లించండి. ఎందుకనగా ఉత్తమముగా వ్యవహరించు వారే ఉత్తములు అనబడుతారు అని తెలిపారు.

## కొంత మంది లోభితనం వలన తమ పిల్లలకు సరైన క్రమశిక్షణను నేర్పించరు. వారికి కావాలసిన సరైన ఆహారాన్ని సమకూర్చరు. లేదా పిల్లల పెరుగుదలకు కావాలసిన ఆహారాన్ని అందించరు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయిల్‌కు చెందిన 32వ సూక్తి వలా తఖ్‌తులూ అవ్‌లాదకుం ఖషియత ఇమ్‌లాఖిన్ నహను నర్‌జుఖుహుం వ ఇయ్యాకుం ఇన్న ఖతలహుం కాన ఖిత్అన్ కబీరను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

లా తఖ్‌తులూ అవ్‌లాదకుం ఖషియత ఇమ్‌లాఖ్ అనగా పిల్లలపై ధనమును ఖర్చు చేయవలసి వస్తుందనే భయంతో మీరు మీ పిల్లలను చంపుకో కండి. ఈ ఆదేశం కేవలం బాలికలను హతమార్చుతారని ఉద్దేశంతో చేసినది కాదు. ఎందుకనగా ఖుర్ఆన్ కరీం ఎక్కడ కూడ ధనమును ఖర్చుచేయు భయంతో ప్రజలు బాలికలను హతమార్చు తున్నారు అని పేర్కొనలేదు. బాలికలు జన్మించడంను తమ అవమానంగా భావించి హతమార్చు తారు అని మాత్రమే పేర్కొన్నది. అదే విధముగా పేదరికం వలన గాని, పోషించలేని స్థితి వలన గాని పిల్లలను హతమార్చుడం అని కూడ ఈ సూక్తి ఏమాత్రం అర్థం కాదు.

ఎందుకనగా ఇమ్‌లాఖ్ అనే పదానికి పేదరికం, నిస్సహాస్థితి అనే అర్థాలే లేవు. కేవలం ధనమును ఖర్చు చేయడం మాత్రమే దాని అర్థం. కావున ఈ సూక్తి అర్థమేమనగా సిరిసంపదలను నాశనం చేస్తున్నాడనే భయంతో పిల్లలను హత మార్చకుము.

తమ సంపద తరిగిపోకూడదని కూడ ఎవరైన తమ పిల్లలను హతమార్చు కుంటారా?అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది.

ఈ క్రమంలో మనం ప్రపంచాన్ని చూసినచో ఇలాంటి ఘటనలు, సంఘటనలు ప్రజల మదిలో ఎక్కడ కదలాడినట్లుగా కనిపించవు. పైగా ధనము లేని వారు కూడ తమ పిల్లలను చంపుకోవడం మనకు ఎక్కడ కనిపించదు. కావున ఈ సూక్తి యొక్క భావం మరొకటై ఉండాలి. అందుకే మానవులమైన మనం ఆ నేరాన్ని గూర్చి అన్వేషించాలని అర్థమ వుతుంది. ఈ క్రమంలో మనం వివిధ స్వభావాలు కల్గిన మానవులను పరిశీలించి చూసినచో మనకు తెలియునదేమనగా కొంత మంది లోభితనం వలన తమ పిల్లలకు సరైన క్రమశిక్షణను నేర్పించరు. వారికి కావాలసిన సరైన ఆహారాన్ని సమకూర్చరు. లేదా పిల్లల పెరుగుదలకు కావాలసిన ఆహారాన్ని అందించరు. తెలివి తక్కువ వారిలోనే ఇలాంటి పిసినారులు ఎక్కువగా ఉంటారు. వారిపై ఎక్కడ ధనమును ఖర్చుచేయవలసి వస్తుందో అనే భయంతో విషంతో గాని లేదా గొంతునులిపి గాని తమ పిల్లలను చంపుకుంటారు. ఇలాంటి పిసినారులు సాధారణ ప్రజానీకంలో మనకు ఎక్కువగానే కనిపిస్తుంటారు. అనగా వారి వద్ద ధనము ఉన్నప్పటికి వారి పిల్లలకు సరైన పోషక ఆహారాన్ని సమకూర్చలేరు.


ఈ సంచికలో ...........

1) జల్సా సాలాన జర్మని ముగింపు ప్రసంగం ......2 వ పేజీలో

2) 10 మార్చి 2023 నాటి జుమా ప్రసంగం ..........7 పేజీలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జల్సా ప్రసంగము

అహ్మదియ్య జమాఅత్ జర్మనీకి తమ వార్షిక బహిరంగ సభను నిర్వహించుకొను భాగ్యాన్ని కల్పించాడు. గత సంవత్సరం కంటే ఎక్కువ స్థాయిలో ఈ సంవత్సరం జల్సా నిర్వాహణ పరమైన ఏర్పాట్లను చేసుకోవడం జరుగుతుంది. గతంలో కోవిడ్ మహామ్మారి ప్రపంచాన్ని చాలా సమస్యాత్మకముగా మార్చింది. ఇప్పటికి కూడ ఆ మహామ్మారి సమస్య పూర్తిగా అంతరించిపోలేదు.

యూక్రేయిన్ కారణంగా రష్యా మరియు నాటో దేశాలు పోటీపడుతున్నాయి. ఎవరు విజయాన్ని సాధిస్తారు అనే విషయం గాని లేదా ఇరువురికి ఎంత నష్టం వాటిల్లుంతుంది అనే విషయం మాత్రం అల్లాహ్ తాలాకే బాగుగా తెలుసు. కాని వాస్తవమేమనగా వాటి ఫలితాలు మాత్రం చాలా భయంకరముగా ఉంటాయి. కావున ఒకవేళ ఇప్పటికైన వారు తెలివిగా వ్యవహరించనిచో ఒక భయంకరమైన వినాశనాన్ని చూస్తారు.

ఇలాంటి పరిస్థితులలో ఏదైన జీవనపు ఆశ ఉన్నచో , శాంతి స్థాపనకు మార్గం ఉన్నచో అది కేవలం ఒక్కరి వలనే సాధ్యమవుతుంది. అనగా అల్లాహ్ తాలా శాంతి సామరస్యలతో కూడిన బోధనలతో ఈ ప్రపంచంలో అవతరింప జేసిన వారు ఒక్కరే. వారే శాంతి దూత. వారే మానవజాతిలో అందరి కంటే అల్లాహ్‌కు ఎక్కువ మక్కువ. వారిపైనే అల్లాహ్ తాలా యొక్క సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మగ్రంథము అవతరించింది. వారి బోధనలు ప్రేమానురాగాలతో నిండియున్నది.

కొన్ని రోజుల క్రితమే యు.కే జల్సా సాలానలో జమాఅత్ అభివృద్ధికి చెందిన నివేదికలలో మరియు జల్సాతో ప్రభావితులైన వారి ఘటలను వినిపించడం జరిగింది. వారు ఏ విధముగా అహ్మదీయుల పరిసరాలతో మరియు జల్సా వాతవరణంతో ప్రభావితం చెందారో, శాంతికి ప్రతీక అయినటు వంటి ఇస్లాం బోధనలను గూర్చి వారికి ఎలా తెలిసాయో వినిపించాను.

ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, శాంతియుత వాతవరణం ఇంటి నుండే ప్రారంభమవుతుంది. ఆ తరువాత ఆ వీధిలో, ఆ తరువాత ఆ ప్రాంతంలో, ఆ తరువాత ఆ నగరంలో, ఆ తరువాత ఆ దేశంలో, ఆ తరువాత ప్రపంచస్థాయిలో దాని పరిధి విస్తరించిపోతుంది. కావున అన్ని స్థాయిలలో ఒకరు మరొకరి మనోభావాలను వారి హక్కులను దృష్టియందుంచుకున్నచో శాంతియుత వాతవరణం నెలకొంటుంది. అన్ని వర్గాల వారికి అల్లాహ్ తాలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ బోధనలనే నేర్పించాడు.

మొత్తానికి నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుడిని విశ్వసించు వారి కర్తవ్యమేమనగాఆ బోధనలను తమ జీవితపు భాగములుగా మలచుకోండి. ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోండి. అప్పుడే మీ మీ పరిసరాలలో శాంతి స్థాపన జరుగుతుంది. ప్రపంచానికి కూడ శాంతియుత సందేశాన్ని అందించగలము. లేనిచో ప్రపంచీకులు ముందుగా మీరు మీ మాటలను, చేతలను ఒకటిగా చేసి చూపండి, ఆ తరువాత మాకు హితోపదేశం చేయండి అని అంటారు.

నిజమైన శాంతిస్థాపన రహస్యంను కేవలం బోధనల ద్వార తెలపడమే గాకుండా తమ ఆచరణల ద్వారా కూడ వారికి నేర్పించవచ్చును. ప్రపంచంలో నిజమైన శాంతి స్థాపనకు ఆదే ఆధారము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవ అస్థిత్వాన్ని ప్రపంచంలో చాటి చెప్పుటకు కూడ ఆధారము. ఇస్లాంపై ఆరోపణలు చేయువారి నోటిని మూయించుటకు ఇది ఒక్కటే మార్గం. మొత్తానికి నేడు ఈ బాధ్యత మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌పై ఉన్నది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 ఆగష్టు 2022, జల్సా సాలాన జర్మని ముగింపు సమావేశంలో ప్రసంగించిన విశ్వాసభరిత ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అహ్మదియ్య జమాఅత్ జర్మనీకి తమ వార్షిక బహిరంగ సభను నిర్వహించుకొను భాగ్యాన్ని కల్పించాడు. గత సంవత్సరం కంటే ఎక్కువ స్థాయిలో ఈ సంవత్సరం జల్సా నిర్వాహణ పరమైన ఏర్పాట్లను చేసుకోవడం జరుగుతుంది. గతంలో కోవిడ్ మహామ్మారి ప్రపంచాన్ని చాలా సమస్యాత్మకముగా మార్చింది. ఇప్పటికి కూడ ఆ మహామ్మారి సమస్య పూర్తిగా అంతరించిపోలేదు. అయినా కూడ ప్రపంచంలో ఏర్పడిన యుద్ధాల పరిస్థితి ప్రపంచాన్ని ఒక భయంకరమైన స్థితికి తీసుకవచ్చాయి.ఈ యుద్ధాల వలన ప్రపంచంలోని ఏ ప్రాంతం కూడ వినాశనం నుండి బయటపడునట్లు కనిపించడం లేదు. ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను గుర్తించి స్వీకరించనంత వరకు ఈ వినాశనం నుండి ఎవరు బయట పడలేరు.

యూరప్ మరియు పాశ్చాత్య దేశాలు మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలు మాత్రం ఈ యుద్ధాలు, దాడులు మన దేశాలకు కొన్ని వేల మైళ్ళ దూరంలో జరుగుతున్నాయి, ఆయా ప్రాంతాలే నాశనమై పోతున్నాయి. ఆయా ప్రాంతాలలోనే విధ్వంసం కొనసాగుతుంది అక్కడి పరిస్థితులే దుర్భరముగా ఉన్నాయి. అక్కడే బాంబులు పేలిపోతున్నాయి. ప్రజలు చనిపోతున్నారు. మహిళలు వితంతువులుగా మారుతున్నారు. పిల్లలు అనాథలు అవుతున్నారు. ప్రజలు అంగవైకల్యానికి గురి అవుచున్నారు. ఇవి ఆసియా ఖండపు దేశాలలో, మధ్య తూర్పు దేశాలలో, పేద దేశాలలో జరుగుతున్నాయి కావున తమకు వాటితో ఎలాంటి సంబంధం లేదు. వాటి నుండి తాము సురక్షితముగా ఉన్నామని వారు భావిస్తున్నారు. అంతేగాకా అభివృద్ధి చెందిన దేశాలు ఆయా దేశాలకు వారి వారి ఆయుధాలను విక్రయిస్తున్నారు. వారు చనిపోయినచో చనిపోనివ్వు. మనకు ఎలాంటి నష్టం లేదు. తమ ఆయుధాల వ్యాపారం మాత్రం కొనసాగుతుంది కదా? అని చూస్తున్నారు. కాని ఇలాంటి పరిస్థితులు ఆయా దేశాలపై కూడ వస్తుందనే విషయాన్ని వారు మర్చిపోతున్నారు. వారు తమ ప్రగతిని చూసుకొని మురిసిపోతున్నారు. విచక్షణను కోల్పుతున్నారు. అంధులు అవుతున్నారు. ఏ విషయంలో భయపడ్డారో అదే జరుగడాన్ని నేడు ప్రపంచం చూస్తుంది. యూరప్‌లో కూడ యుద్ధ పరిస్థితులు నెలకొంటున్నాయి.

యూక్రేయిన్ కారణంగా రష్యా మరియు నాటో దేశాలు పోటీపడుతున్నాయి. ఎవరు విజయాన్ని సాధిస్తారు అనే విషయం గాని లేదా ఇరువురికి ఎంత నష్టం వాటిల్లుంతుంది అనే విషయం మాత్రం అల్లాహ్ తాలాకే బాగుగా తెలుసు. కాని వాస్తవమేమనగా వాటి ఫలితాలు మాత్రం చాలా భయంకరముగా ఉంటాయి. కావున ఒకవేళ ఇప్పటికైన వారు తెలివిగా వ్యవహరించనిచో ఒక భయంకరమైన వినాశనాన్ని చూస్తారు.

నేడు మనం చూస్తున్నాము. తైవాన్ వ్యవహారం కూడ తెరపైకి వచ్చింది. దీని ద్వారా కూడ స్పష్టముగా తెలియునదేమనగా ప్రపంచం మొత్తం ఒక భయంకరమైన వినాశనం అంచున నిలబడి యున్నది. ఈ కాలపు దైవదూత ఎంతో గట్టిగా

ప్రపంచాన్ని ఈ విధముగా హెచ్చరించారు. “ ఓ యూరప్! నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ఆసియా! నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ దీవులలో జీవించు ప్రజలారా! ఏ కల్పిత దేవుడు కూడ మిమ్ములను కాపాడలేడు. నగరాలు కుప్పకూలిపోవడాన్ని, జనాసాంద్ర ప్రాంతాలు నిర్మానుష్యంగా మారడాన్ని నేను చూస్తున్నాను. ”
(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 269)

ఇది వారి(అ) ఉపదేశము. ఇదే వారి హెచ్చరిక. వార్నింగ్‌కూడ. అందుకే అహ్మదియ్యా ఖలీఫాలు సమయ సమయానికి ఈ అంశాలను గుర్తు చేస్తుంటారు. నేను కూడ కొంత కాలం నుండి ఈ విషయాలను గుర్తు చేస్తూ వస్తున్నాను. మనలను పుట్టించిన ఆ ఏకేశ్వరుడైన అల్లాహ్ ముందు మనం మోకరిల్లనిచో వినాశనం తప్పకుండా చోటు చేసుకొనును.

ప్రపంచ దేశాలు గ్రూపులుగా ఏర్పడుతు న్నాయనే విషయాన్ని నేను చాలా కాలంగా హెచ్చరిస్తూనే వస్తున్నాను. దీని అంతిమ ఫలితం ఒకరు మరొకరిని నాశనం చేసుకోవడమే. అందుకే సృహలోకి రండి. చాలా మంది నా మాటలను వింటున్నారు. వినేవారు. నేడు కూడ వింటున్నారు. అందుకే పరిస్థితులు దిగజారిపోతున్నాయి, కాని మీరు భయపెట్టునంతగా మాత్రం కాదు, మీరు ఊహించునంతగా మాత్రం కాదు అని వినిపిస్తుంటారు. నాతో కూడ కొందరు ఈ విషయాలను ప్రస్తావించారు. మరి కొందరు మన జమాఅత్ సభ్యులతో ఈ విషయాలను చర్చిస్తుంటారు. కాని గతంలో తేలికగా తీసుకున్న ఆ ప్రజలే నేడు స్వయముగా పరిస్థితులు దుర్భరంగా మారిపోయాయి అని అంటున్నారు. ఒకవేళ ఇలాంటి పరిస్థితులు కొనసాగినచో ఏదో ఒక సమయంలో తప్పకుండా భయంకరమైన యుద్ధం తప్పకుండ జరుగుతుంది.

నేడు ఈ విషయాలను వారి విజ్ఞానవేత్తలు, పరిశోధకులు కూడ వెల్లడిస్తున్నారు. అయినా కూడ నేటికి శాంతి స్థాపనకు కావలసిన పరిష్కారం వారి వద్ద ఏ మాత్రం లేదు. వారికి శాంతిని స్థాపించు ఆలోచనలు ఏవిధముగా కల్గుతాయి? నిజానికి వారందరు ప్రాపంచికతలో మునిగిపోయారు. ధర్మమును పూర్తిగా మర్చిపోయారు.

శాంతి స్థాపనకు కావలసిన పరిష్కారం ఉన్నచోటుకు ఈ ముస్లిమేతర ప్రభుత్వాలు రావడానికి సిద్ధంగా లేవు. దురదృష్టం కొద్ది ముస్లిం ప్రభుత్వాలు కూడ రావడానికి సుముఖముగా లేవు.

కొన్ని చోట్ల విశ్లేషకులు తమ అభిప్రాయాలను ఈ విధముగా కూడ వెల్లడిస్తున్నారు. యుద్ధాల వలన ఎంతటి భయంకరమైన పరిస్థితులు ఎదురవు తాయనగా, ఎంతటి వినాశనం ఏర్పడుతుందనగా యుద్ధ సమయంలో మరియు యుద్ధం జరిగిన రెండు సంవత్సరాల పాటు ఉండే అణ్వాయుదపు పరమాణుల ప్రభావం వలన సుమారు ప్రపంచపు 65% ప్రజలు ఈ భూమిపై అంతరించిపోతుంది. మానవుని ఊహకు అందనంతటి వినాశనం , విధ్వసం జరుగుతుంది. ఒక సాధారణ మానవుడు దానిని అంచనా కూడ వేయలేడు. చాలా భయంకరమైన వినాశనం, విధ్వసం జరుగుతుంది.

ఇలాంటి పరిస్థితులలో ఏదైన జీవనపు ఆశ ఉన్నచో , శాంతి స్థాపనకు మార్గం ఉన్నచో అది కేవలం ఒక్కరి వలనే సాధ్యమవుతుంది. అనగా అల్లాహ్ తాలా శాంతి సామరస్యలతో కూడిన బోధనలతో ఈ ప్రపంచంలో అవతరింప జేసిన వారు ఒక్కరే. వారే శాంతి దూత. వారే మానవజాతిలో అందరి కంటే అల్లాహ్‌కు ఎక్కువ మక్కువ. వారిపైనే అల్లాహ్ తాలా యొక్క సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మగ్రంథము అవతరించింది. వారి బోధనలు ప్రేమానురాగాలతో నిండియున్నది. అల్లాహ్ తాలాతో వారికి ఉన్నటు వంటి స్వచ్ఛమైన అనుబంధం వలన, తమపై అవతరించిన బోధనలను ప్రపంచంలో విస్తరిపంజేయాలని, ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడాలనే చింతనతో, తీవ్ర బాధతో వారు తమ జీవితాన్నే సర్వం అర్పించారు. ఎంతగా కలత చెందేవారనగా, ఎంతగా పరితపించి పోయారనగా, ఎంతగా దు:ఖిస్తూ అల్లాహ్ సన్నిదిలో దుఆలు చేశారనగా వారి స్థితిని చూసి అల్లాహ్ తాలా వారిని గూర్చి లా అల్లక బాఖిఉన్ నఫ్సక అల్లా యకూనూ మూమినీన్ (అష్షురఅ:4) వారు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణాలపైకి నాశనం చేసుకుంటావా? అని హెచ్చరించాడు.

కావున తమ హృదయంలో మానవ జాతి పట్ల మానవత్వపు తపన మరియు ప్రజలు తమ సృష్టికర్తను ఆరాధించాలని, వినాశనం నుండి కాపాడబడాలని. తమ ఇహపరలోక జీవితాలను కాపాడుకోనువారు కావాలని ఆవేదన కల్గియున్న అస్థిత్వులు వారు ఒక్కరే. ఇంతగొప్ప సమృద్ధిగల సంక్షిప్త బోధనలను వారు (స) ఒక్కరే బోధించారు. మరెవరి బోధనలు కూడ వారికి సమపాటిగా నిలువలేవు. ఎంతో శాంతి ప్రదమైన బోధనలు. నిజానికి అల్లాహ్ తాలా అభయాన్ని కల్గియున్న బోధనలు. కాని విచారించదగిన విషయమేమనగా ముసల్మానులే ఆ బోధనలను మర్చిపోయారు. కేవలం విశ్వాసపు నినాదాలు నోటితో నినాదిస్తుంటారు. ఒకరు మరొకరి రక్తాన్ని చిందించుటలో మునిగిపోయారు. పైగా ఇందుకోసం ముస్లిమేతరుల సహాయాన్ని ఆర్జిస్తుంటారు.

కలిమాను పఠించువారు కలిమాను పఠించు వారిని హతమార్చడం కోసం అన్యుల సహాయాన్ని కోరుతున్నారు. ఇంతకు మించిన దురదృష్టకరం ముసల్మానులకు మరేమికాగలదు. ఇంతటి ఆకర్శనీయమైన బోధనలు మరియు మన కోసం పరితపించి పోయే ప్రవక్త ఉన్నప్పటికి, వారి (స)ని అనుసరిస్తు న్నప్పటికి అల్లాహ్ తాలా కోపగ్రస్థులు అవుతున్నారు. ప్రపంచంలో శాంతిని స్థాపించుటకు బదులుగా అశాంతికి కారకులుగా పేరుపొందు తున్నారు. ఇందుకు కారణం శాంతిదూత మరియు ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియదాసుడిగా శాంతియుత బోధనలను ప్రపంచంలో వ్యాపింప జేయుటకు అవతరించిన వారి బోధనలను వినక పోవడమే. వారి బోధనలను వినకపోవడమే గాకుండా వారిపై మరియు వారిని విశ్వసించు వారిపై అవిశ్వాసపు ఫత్వాలు జారి చేస్తూ, కేవలం జారి చేయడమే గాకుండా వారిని హతమార్చడాన్నే ఇస్లాం సేవగా, మరియు ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముసఫ్తా సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నిజమైన ప్రేమకు ప్రమాణికంగా భావించుకోసాగారు. అహ్మదీయుల జీవితాలతో ఆడుకోవడం వారి దృష్టిలో పుణ్యకారణం. కావున ఇలాంటి వారు ఏ విధముగా ఇస్లాం యొక్క శాంతి యుత బోధనలను ప్రపంచంలో వ్యాపింప జేయగలరు?. వీరికి ఏ కొంచం తెలివి తేటలు ఉన్నా బాగుండేవి. వారి ఉలమాలు దుష్ట ఉలమాలుగా మారుటకు బదులుగా విజ్ఞానాన్ని, వివేకాన్ని పంచిపెట్టే ఉలమాలుగా మారినచో బాగుండేది. ఫలితముగా ముస్లిం సమాజం ఒక సమాజంగా మారి హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలను ప్రపంచంలో వ్యాపింపజేసేవారు. అంతేగాకా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియదాసుడితో కలిసి ప్రపంచంలో నిజమైన వాస్తవమైన శాంతి, సామరస్యతలను స్థాపించు బోధనలను విస్తరింపజేసేవారు.

మొత్తానికి ఇది వేరొక మరియు వివరణాత్మకమైన అంశం.

ప్రస్థుతం నేను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను, హుజూర్ (స)పై అవతరించిన ధర్మశాస్త్ర గ్రంథమును గూర్చి, ప్రపంచ శాంతి సామరస్యతలను పెంపొందించునట్టి హుజూర్ (స) బోధనలను గూర్చి కొన్ని విషయాలను ప్రస్తావించుతాను.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శజీవితం ఎంతో వివరణాత్మకముగా గలదు. కావున ఇంత తక్కువ సమయంలో వాటిని వివరించడం అసాధ్యం. అయినా కూడ ఎంతో కొంత నేను ముందుగా తెల్పినట్లుగా కొన్ని విషయాలను ప్రస్తావించుతాను.

మనము నవూజు బిల్లాహ్ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నామని, అవమానించుటకు కారకులము అవుతున్నామని, అందుకు తగినట్లుగా నేర్పుతున్నామని అహ్మదియ్యా జమాఅత్‌ను గూర్చి ప్రచారం చేస్తున్నారు. నిజానికి మనమే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నాము, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నాము. జమాఅత్ లిటరేచర్ ఇందుకు నిదర్శనం. ప్రతి సంవత్సరం వేలాది మంది సహృదయులు ఈ బోధనలను, ఈ అభిమానంను చూసి అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌లో చేరుతున్నారు. ఈ ఇస్లాం బోధనలు చాలా ప్రభావవంతమైనవని, శాంతి సామరస్యతలను పెంపొందించునవి అని, ఈ బోధనలే ప్రపంచ శాంతి భద్రతలకు ఏకైక ఆధారమని అన్యులు కూడ స్వీకరిస్తున్నారు.

కొన్ని రోజుల క్రితమే యు.కే జల్సా సాలానలో జమాఅత్ అభివృద్ధికి చెందిన నివేదికలలో మరియు జల్సాతో ప్రభావితులైన వారి ఘటలను వినిపించడం జరిగింది. వారు ఏ విధముగా అహ్మదీయుల పరిసరాలతో మరియు జల్సా వాతవరణంతో ప్రభావితం చెందారో, శాంతికి ప్రతీక అయినటు వంటి ఇస్లాం బోధనలను గూర్చి వారికి ఎలా తెలిసాయో వినిపించాను. మొత్తానికి మన వ్యతిరేకులు ఏమైన ఊహించుకోనివ్వండి. వారికి ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరించనివ్వండి. ఒకవేళ మనం నిజముగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నచో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింప జేయడమే మన కర్తవ్యం. ప్రపంచ శాంతి భద్రతలకు ఈ బోధనలే ఆధారమని ప్రపంచానికి తెలియజేయాలి. అందుకే రండి!. శాంతి భద్రతలను పెంపొందించు బోధనలను నేర్పునట్టి ఆ మహోన్నతునితో మమేకమై ఇహపరలోకాలో తమ సుస్థిరత కు తగిన సామాగ్రిని ఏర్పాటు చేసుకోండి. ఇవి కేవలం వాక్యాలే కావు. చరిత్రను చూసినచో ఏ విధముగానైతే ఆ నిరక్ష్యరాస్య ప్రవక్త అరబ్‌కు చెందిన నిరక్ష్యరాసులను, మూర్ఖులను అంధాకారంలో నుండి బయటికి తీసుకవచ్చి అత్యున్నతమైన సుగుణాలకు, విజ్ఞాన వివేకాలకు తేజస్సును వెదజల్లు స్థూపాలుగా మార్చినారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు.

“ పశువుతత్వం ఉన్న వారిని మనుషులుగా, మనుషుల నుండి

గుణవంతులుగా, అనగా స్వచ్ఛత మరియు నిజాయితిలతో నిండిన సుగుణాలు గలవారిగా తీర్చిదిద్దిన మరియు గుణవంతుల నుండి దైవజనులుగా తీర్చిదిద్ది దైవంలో లీనమైనట్లు చేసిన ఆ మహోన్నత ప్రవక్త వారే."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 2, పుట 183, అల్ ఇష్తిహార్ ముస్తఖీమన్ బ వహిల్లాహిల్ ఖహ్హార్. ప్రచురణ నజారత్ నష్ర్ వ ఇషాఅత్ ఖాదియాన్ 2019)

హుజూర్ (స) తమను విశ్వసించువారికి, తమను అభిమానించు వారికి సుగుణాలు మరియు ప్రార్థనలతో కూడిన వాస్తవాలను నేర్పించడం వలన వారు దేవుని సామీప్యతను పొందువారిగా మారిపోయారు. వారి ప్రతి సంభాషణ, వ్యవహార శైలి దేవుని ప్రీతికి అనుగుణముగా మారిపోయాయి. దేవుని దాసుల హక్కులను చెల్లించు వారైనందున వారు అల్లాహ్ సామీప్యతను పొందువారైనారు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛమైన మనస్సుతో అనుసరించినచో ఫలితముగా మానవుడు అల్లాహ్‌ను నిజముగా ప్రేమించు స్థాయికి చేరుకుంటాడు. ఈ నిజమైన ప్రేమాభిమానాలే మానవుని ప్రతి సంభాషణ, నడవడికను అల్లాహ్ ప్రీతి పాత్రులకు గురి చేస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛమైన మనస్సుతో అనుసరించడం వలన, నిజముగా హుజూర్ (స)ను అభిమానించడం వలన చివరికి అవి మానవున్ని దేవుని ప్రీతిని పొందుటకు అర్హులను చేయును. "

(హఖీఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 67)

ఇది విప్లవం. దీనిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల హృదయాలలో సృష్టించారు. అన్యారాధుల నుండి దైవారాధులుగా తీర్చిదిద్దారు. ఆ తరువాత దేవుని ప్రీతిని పొందునట్టి దైవారాధులుగా తీర్చిదిద్దారు. ఫలితముగా వారు అల్లాహ్ తాలాను ప్రేమించసాగారు. అల్లాహ్ తాలా కూడ వారిని ప్రేమించ సాగాడు.

అల్లాహ్ తాలాను ప్రేమించువారు ప్రార్థనలహక్కులను చెల్లించారు. ఎంతో గొప్పగా చెల్లించారు. అల్లాహ్ తాలా అనుగ్రహించిన బోధనలపై ఆచరించసాగారు. చాలా బాగుగా హక్కుల నేరవేర్చినారు. అందుకు తగిన ప్రామాణికాన్ని స్థిరపర్చినారు.

ఎప్పుడైన ఎవరిపైనైన ప్రేమపుట్టినచో ఆ తరువాత వారి ప్రతి మాటను, ప్రతి సూచనపై మానవుడు నడుచుకోవడానికి ప్రయత్నిస్తాడు. అతని ప్రతీ మాటను వింటాడు. అతని మాటను వినడానికి ప్రయత్నిస్తాడు.

అంతేగాని మాటపూర్వకముగా ప్రేమను చూపించడు. కావున వారిలో దేవునిపై ప్రేమ కల్గినప్పుడు వారికి దేవుని ప్రాణుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నిస్తుంటారు. దేవుని దాసుల హక్కులను చెల్లించుటలో ఒకరు మరొకరి కంటే ముందు స్థానంలో ఉండుటకు ప్రయత్నిస్తుంటారు. ఎప్పుడైతే ఈ స్థితి ఏర్పడుతుందో అప్పుడు పరస్పరం ప్రేమానురాగాలను కూడ అల్లాహ్ తాలా పుట్టిస్తాడు. దేవుని ప్రీతిని పొందుటకే వారు ఇతరుల హక్కులను చెల్లిస్తారు. ఈ ప్రామాణికానికి చేరుకున్నప్పుడే శాంతి సామరస్యతలకు పునాదులు పడుతాయి. అందుకోసం ప్రయత్నించడం జరుగుతుంది. అందుకు ఒక ప్రామాణికాన్ని కూడ ఏర్పాటుచేస్తారు.

కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు దేవున్ని సందర్శించుకునే మార్గమును చూపిన గొప్ప మహనీయులు. ఈ మహనీయునిపై అవతరించిన బోధనలను ఆచరించినప్పుడే మనం ఈ ప్రపంచంలో శాంతి భద్రతలను నెలకొల్పగలము.

ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, శాంతియుత వాతవరణం ఇంటి నుండే ప్రారంభమవుతుంది. ఆ తరువాత ఆ వీధిలో, ఆ తరువాత ఆ ప్రాంతంలో, ఆ తరువాత ఆ నగరంలో, ఆ తరువాత ఆ దేశంలో, ఆ తరువాత ప్రపంచస్థాయిలో దాని పరిధి విస్తరించిపోతుంది. కావున అన్ని స్థాయిలలో ఒకరు మరొకరి మనోభావాలను వారి హక్కులను దృష్టియందుంచుకున్నచో శాంతియుత వాతవరణం నెలకొంటుంది. అన్ని వర్గాల వారికి అల్లాహ్ తాలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ బోధనలనే నేర్పించాడు. ఫలితముగా హుజూర్ (స) అన్ని వర్గాల వారికి ఈ బోధనలనే నేర్పించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ అంశంను గూర్చియే అనేక సందర్భాలలో ఈ విధముగా తెలిపారు.

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ప్రపంచ శాంతి"

హుజూర్ (రజి) గారి ఈ వ్యాసం నుండి ప్రయోజనం పొందుతూ నేను కొంత భాగాన్ని మీ ముందు ప్రస్తావించుతాను.

" శాంతి స్థాపన చాల ముఖ్యమైన విషయంగా మనం చూస్తున్నాము. మనం అర్థం చేసుకుంటాము. శాంతి స్థాపనను గూర్చి చర్చలు జరుగుతాయి. ప్రతి ఒక్కరు శాంతి యుత వాతవరణం చాలా ముఖ్యమని అంటారు. శాంతియుత వాతవరణమే ఇంటి ప్రశాంతతకు, సామరస్యతకు చాలా ముఖ్యం. అభయం కూడ. అన్ని చోట్ల శాంతియుత వాతవరణం నెలకొనాలని ఆశిస్తుంటారు. కాని ఆ ఆకాంక్ష శాంతి స్థాపన చేయలేదు. ఎందుకనగా ఇలాంటి వారి ఆకాంక్ష వెనుకాల వారి స్వార్థ ప్రయోజనాలుంటాయి. ఇలాంటి స్వార్థ ప్రయోజనాలనే మనం నేడు ప్రపంచంలో చూస్తున్నాము.

ఒకవేళ స్వార్థ ప్రయోజనాలు లేకున్నచో అసలు యుద్ధాలే జరుగేవి కావు. సాధారణముగా ఎవరైన శాంతి, సామరస్యతలను గూర్చి మాట్లాడుచున్నచో దాని అర్థం అతడుతన ప్రశాంతత కోసం మాట్లాడుచున్నాడని అర్థం. మరొక విధముగా చూసినచో మానవుడు దుఆలు చేయుచున్నచో, ఒకవేళ దుఆలు చేయకున్నకూడ కొన్ని సార్లు ఇలా పలుకుతుంటాడు. అనగా కొన్ని సార్లు తన మనస్సులో ఉన్నటు వంటి కోరికలు అతని నోటి నుండి బయటికి వస్తాయి. అల్లాహ్ తాలా నన్ను , నా భార్య పిల్లలను, నా బంధువు మిత్రులను సుఖముగా ఉండునట్లు చూడుగాకా!. ఇతరులు సుఖముగా ఉండాలని కోరుకునేటప్పుడు ఇంతటి భావం వ్యక్తం కాదు. లేదా మానవుడు తన జీవితాన్ని సుఖసంతోషాలతో గడపడానికి ధనమును కోరుకుంటాడు. అతని కోసం ధనంను ఇష్టపడినంత మాత్రమున అతడు తన శత్రువులు కూడ ధనవంతులు కావాలని కోరుకోడు. ఒకవేళ మానవుడు తాను ఆరోగ్యవంతముగా ఉండడాన్ని కోరుకున్నచో అంతమాత్రమున ఎదుటివారు కూడ ఆరోగ్యముగా ఉండాలని కోరుకున్నట్లు కాదు. శత్రువు ఎప్పుడు బలహీనముగా, నిస్సహాయ స్థితిలో ఉండాలని కోరుకుంటాడు. తద్వారా అతడు శత్రువుపై ఆధిక్యతను సాధించవచ్చునని భావిస్తాడు. అదే విధముగా గౌరవమర్యాధలు కూడ. ఒకవేళ మానవుడు ఆశించినచో వీటిని తనకొరకు మాత్రమే ఆశిస్తాడు. అంతేగాని ప్రతి ఒక్కరి కోసం ఆశించడు. తనకు లభిస్తున్న గౌరవమర్యాదలు ఇతరులకు కూడ లభించాలని ఏ మానవుడు కోరుకోడు. ప్రపంచంలో ఇలాంటి దృశ్యాలే మనకు కనిపిస్తుంటాయి. సాధారణ ప్రజలలో మరియు నాయకులలో ఇవే కనిపిస్తుంటాయి. రాజకీయ నాయకులు పరస్పరం తగాదాలు పడుతుంటారు. అధికారంలోకి వచ్చిన తరువాత తమ ప్రాంతీయులైనా కూడ అధికార పక్షం వారు ప్రతిపక్షాలపై దౌర్జన్యం, దాడులు చేయడాన్ని మనం చూస్తుంటాము. ఇలాంటి ఆలోచనల వలనే వారు అలా వ్యవహరించడాన్ని మనం చూస్తుంటాము. కావున కేవలం శాంతిసామరస్యతల ఆలోచనలు మాత్రమే ఉన్నచో అవి విపత్తులకు, అల్లరులకు దారులు తీయవచ్చును. ఎందుకనగా ఆయా ఆలోచనల వెనకాల స్వార్థ ప్రయోజనాలుంటాయి. ఎందుకనగా శాంతి సామరస్యతలను ఆశించువారు కేవలం వారికి గాని, వారి బంధువు మిత్రులకు, గాని లేదా వారి జాతి ప్రజల వరకు మాత్రమే శాంతి సామరస్యతలు లభించాలని కోరుకుంటారు. అంతేగాని ఇతరుల మరియు తన శత్రువుల శాంతి సామరస్యతలను నాశనం చేయాలనే చూస్తుంటాడు. కావున ఈ విధానాన్ని ఒకవేళ అమలు పర్చినచో అనగా తన కోసం ఒక ప్రామాణికం, ఇతరుల కోసం మరొక ప్రామాణికం అయినచో ప్రపంచంలో స్థిరపడే శాంతి సామరస్యతలు కేవలం కొంత మందికి లభించే శాంతి సామరస్యతలుగానే చెప్పుకోవచ్చును. అంతేగాని ప్రపంచీకులందరికి ఆ శాంతి సామరస్యతలు చేకూరవు. ఒకవేళ ప్రపంచీకులందరికి ఆయా శాంతి సామరస్యతలు లభించనిచో అట్టి శాంతి సామరస్యతలను నిజమైన శాంతి సామరస్యతలుగా పేర్కొనలేము. వ్యక్తిగత, స్వార్థ్య ప్రయోజనాలు, కుటుంబ, వర్గ ప్రయోజనాలను అధిగమించినప్పుడే నిజమైన శాంతి సామరస్యతలు నెలకొల్పబడుతాయి. ఒక కేంద్రీయ కోణంను దృష్టియందుంచుకొని సాధించాలి. ఇది ఎప్పుడు సాధ్యమవుతుందనగా మానవుడు తనపై ఒక గొప్ప అస్థిత్వం అధిష్టమై ఉన్నదని, అతడు తన ఒక్కడికే కాకుండా ప్రపంచీకులందరు శాంతి సామరస్యములతో ఉండాలని కోరుకుంటున్నాడని, నా కుటుంబీకులు, నా దేశ ప్రజలకే కాకుండా ప్రపంచదేశాల ప్రజలందరు శాంతియుతముగా ఉండాలని కోరుకుంటున్నాడు. తెలుసుకున్నప్పుడు, గ్రహించినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ఈ శాంతియుత దృక్పథంతోనే నిండియున్నాయి. అంతేగాకా ఒక గొప్ప అస్థిత్వం తనను చూస్తుందని, కావున అతని ప్రీతి కొరకు నేను నా వాక్యములను, వ్యవహారములను ఒకటిగా చేయాలని ఆలోచింప జేయును. అంతేగాకా ఎల్లప్పుడు ఈ విధానాన్ని అనుసరించుటకు తనకోసం ఇష్టపడునదే ఇతరుల కోసం ఇష్టపడుము అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన సువర్ణ వాక్యమును మన ముందు ఉంచుకోవాలి.

కావున ఈ వాక్యమును ఎల్లప్పుడు తమ దృష్టియందుంచుకోవలెను. అంతేగాకా ఒకవేళ నేనుకేవలం నా స్వార్థం కోసం నా జాతి ప్రజల స్వార్థం కోసం, లేదా నా దేశ ప్రజల కోసమే శాంతియుత వాతవరణంను ఆశించుచున్నచో నాకు అల్లాహ్ తాలా సహాయ సహకారములు, అతని ప్రీతిపాత్రులు లభించవనే విషయాన్ని కూడ తెలుసుకోవాలి.

మానవుడు ఈ భావాలను కల్గియున్నప్పుడే, అల్లాహ్ తాలా ప్రీతి కోసమే నడుచుకున్నప్పుడే నిజమైన శాంతిసామరస్యతలు లభించుతాయి. లేనిచో లభించవు.

అల్లాహ్ తాలా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకు అల్ మలికుల్ ఖుద్దూసు స్సలాముల్ మోమిన్ (అల్ హాషర్:24) అతడు చక్రవర్తి, పవిత్రుడు, ఇతరులను పవిత్రం చేయువాడు, అన్ని రకాల లోపాల రహితుడు, ఇతరులను తప్పిదాల నుండి కాపాడువాడు , అందరికి శాంతిని చేకూర్చువాడు, అల్ మలికుల్ ఖుద్దూసు స్సలాముల్ మోమిను అనగా మానవుని ఆలోచనలను, భావాలను సరిచేయువాడని అని తెల్పినాడు. ఇక్కడ పేర్కొనబడిన వాస్తవం ఏమిటనగా, ఎప్పటి వరకైతే మానవుని ఆలోచనలు సరిచేయబడవో అప్పటి వరకు మానవుడు కూడ సరిచేయబడడు. ఆలోచనలు సరిగా లేనప్పుడు చేసే పనులలో శుభములు, లాభములు ఎలా కల్గును?. ఎప్పటి వరకైతే ఆలోచనలు సరిచేయబడవో అప్పటి వరకు పనులు కూడ సరిగా చేయబడవు, సరిగా చేయలేరు కూడ అనే విషయాన్ని గుర్తుంచుకోగలరు.

ప్రపంచంలో నేడు మనకు కనిపిస్తున్న ఈ యుద్ధాలు, అల్లరులు, అలజడులు అన్నింటికి కారణాలు మానవుని ఆలోచనలు సరిగా లేకపోవడమే.

ప్రజలు నోటితో మాట్లాడే మాటలకు అనుగుణముగా వారి ఆకాంక్షలు ఉండడం లేదు. వారి ఆకాంక్షలకు అనుగుణముగా వారి నడవడిక, వ్యవహారశైలి ఉండడంలేదు. ఈ ప్రపంచ విపత్తులో అగ్రరాజ్యలు, అభివృద్ధి చెందిన దేశాల, జాతుల ప్రమేయమే ఎక్కువగా ఉన్నది. నేడు ప్రపంచం యుద్ధం మంచి కాదని చెబుతుంది. అంటే దాని వెనుకాల ఉన్న అర్థమేమనగా మాతో ఎవరైన యుద్ధం చేస్తే అది తప్పు. కాని మేము ఎవరితోనైన యుద్ధం చేస్తే అది తప్పుకాదు ఒప్పు అవుతుంది. ఈ లోపానికి గల కారణం వారి దృష్టి సలాము అనే దైవంపై అనగా శాంతి సామరస్యతలను సృష్టించు దైవంపై లేవు. మాకు లాభము చేకూరునంత వరకు మేము శాంతిస్థాపన కోసం నినాదిస్తాము. అందుకు అనుగుణముగా నడుచుకుంటాము. కాని ఎప్పుడైతే మా భావాలకు, ఆలోచనలకు భిన్నముగా పిలుపునిస్తారో అప్పుడు మేము దానిని ఖండిస్తాము. మా శత్రువులకు ఎవరైన సహాయంను అందించిన, ఆయుధాలను విక్రయించిన కూడ మేము అంగీకరించము. కాని మేము ఎవరికైన ఆయుధాలను విక్రయించినచో, వాటి ద్వారా వారు ఇతరులపై దౌర్జన్యం చేసినకూడ అది సబబుగానే ఉంటుంది. ఒకవేళ ఇలాంటి ఆలోచనలు ఉన్నచో ఏ విధముగా ప్రపంచంలో శాంతి సామర్యతలు నెలకొల్పబడుతాయి.

కావున ప్రపంచంలో శాంతిని స్థాఫించుటకు ఈ సృష్టికి ఒక కర్త ఉన్నాడు, అతడు అందరు సుఖముగా ఉండాలని కోరుకుంటున్నాడు అనే విశ్వాసాన్ని పెంపొందించుకొని అందుకు అనుగుణముగా నడుచుకోవాలి.

ఎప్పుడైతే ఈ విశ్వాసాన్ని కల్గియుంటామో, అందుకు అనుగుణముగా నడుచుకుంటామో అప్పుడే మానవుని ఆకాంక్షలు అతడి స్వార్థ ప్రయోజనాలపై ఆధిక్యతను సాధించును. అంతేగాకా ప్రపంచానికి ప్రయోజనాన్ని చేకూర్చునట్టుగా ఉండును. ఇలా సాధ్యమైనప్పుడే మన ఆలోచనలు మరియు శాంతి స్థాపనకు చెందిన భావాలు ఉన్నత ప్రామాణికాలను చేరుకుంటాయి. అప్పుడు ఫలాన పని చేసినచో మనకు ఏమైన లాభ ఉన్నదా? లేదా? అని మనం చూడము. అప్పుడు కేవలం ఈ పని వలన ప్రపంచంపై ఎలాంటి ప్రభావం పడుతుంది? అని మాత్రమే ఆలోచిస్తాము. ప్రపంచీకులు తమ స్వప్రయోజనాల కోసం ఎల్లప్పుడు ఇతరుల శాంతిబద్రతలకు భంగం కలిగిస్తూనే ఉంటారు. కాని ఎవరైతే ఈ విశ్వాసాన్ని కల్గియుంటారో వారు మాత్రం తమపై అల్లాహ్ ఉన్నాడు. అని భయపడి ఎన్నడు కూడ తప్పుడు పనులు చేయుటకు సహసించరు. ఎందుకనగా ఒకవేళ మనం అలా చేసినచో ఆ అల్లాహ్ మనలను నాశనం చేస్తాడు అనే భయం వారిలో ఉంటుంది. మొత్తానికి నిజమైన శాంతి స్థాపన ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను విశ్వసించనంత వరకు మరియు అతనిని మనస్సు నిండా అభిమానించనంత వరకు సాధ్యం కాదు. అల్లాహ్ తాలాయే శాంతి ప్రధాత అనే విశ్వాసాన్ని తేః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా కవలం ఇస్లాం మాత్రమే తెలియజేయడం జరిగింది.

అల్లాహ్ తాలా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించిన బోధనలను చూసినచో అందులో ఖద్ జాఅకుం మినల్లాహి నూరున్ వ్వ కితాబున్ య్యహదీ బిహిల్లాహు మనిత్తబఅ రిజ్వానహు సుబుల స్సలామ (అల్ మాయిదా: 16-17) నిశ్చయముగా అల్లాహ్ వైపు నుండి మీ వద్దకు ఒక తేజస్సు వచ్చింది. ఒక ప్రకాశవంతమైన గ్రంథము కూడ. అల్లాహ్ తన ప్రీతిని ఆశించువారికి ఆ గ్రంథము ద్వారా మార్గదర్శకము చేయును. కావున అల్లాహ్ తాలా మార్గదర్శకపు తేజస్సును పంపించాడు. అన్ని ఆదేశాలతో కూడిన ఒక ధర్మగ్రంథాన్ని అవతరింప జేశాడు. ఆపై అందులో శాంతిస్థాపనకు చెందిన స్పష్టమైన విధానాలను కూడ పేర్కొన్నాడు. కావున ఇక ఎవరు ఆ గ్రంథాన్ని పరిపూర్ణముగా అనుసరిస్తారో వారు సుఖప్రదమైన జీవిన మార్గాలను పొందుతారు. ఒకవేళ నేడు ముసల్మానులలో అల్లరులు అలజడుల పరిస్థితులు నెలకొన్నచో, పరస్పరం యుద్ధాలు చేసుకుంటున్నచో అందుకు కారణం వారు అల్లాహ్ తాలా అవతరింపజేసిన మరియు అనుగ్రహించిన దైవ గ్రంథాన్ని మరియు తేజస్సును పరిపూర్ణముగా అనుసరించకపోవడం వలనే. నిస్సందేహముగా మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నాము అని వాగ్దానం చేస్తారు. కాని ఆచరణను చూసినచో అందుకు భిన్నముగా ఉంటాయి. అల్లాహ్ తాలా వాక్యము ఎన్నడు తప్పుకాదు. అల్లాహ్ తాలా తెల్పిన విషయాలు ఎన్నడు అసత్యాలు కావు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ఏ మాత్రం అబద్ధాలు కావు.

ఒకవేళ ముసల్మానులు అల్లరులు అలజడులకు గురవుచున్నచో అందుకు కారణము ఈ స్పష్టమైన గ్రంథాన్ని విశ్వసించుతున్నామని వాగ్దానం చేస్తున్నారు కాని అల్లాహ్ ఆ గ్రంథములో అవతరింప జేసిన బోధనలను మాత్రం పరిపూర్ణముగా అనుసరించకపోవడమే. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానపు వాగ్దానం చేస్తున్నారు కాని హుజూర్ (స) ఆదర్శజీవితాన్ని, బోధనలను మాత్రం అనుసరించడం లేదు.

మొత్తానికి నేడు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుడిని విశ్వసించు వారి కర్తవ్యమేమనగాఆ బోధనలను తమ జీవితపు భాగములుగా మలచుకోండి. ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోండి. అప్పుడే మీ మీ పరిసరాలలో శాంతి స్థాపన జరుగుతుంది. ప్రపంచానికి కూడ శాంతియుత సందేశాన్ని అందించగలము. లేనిచో ప్రపంచీకులు ముందుగా మీరు మీ మాటలను, చేతలను ఒకటిగా చేసి చూపండి, ఆ తరువాత మాకు హితోపదేశం చేయండి అని అంటారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. :" నేడు ఆకాశం క్రింద కేవలం ఒకే ఒక ప్రవక్త మరియు ఒకే ఒక గ్రంథము ఉన్నది. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. అందరి కంటే గొప్పవారు, ఉన్నతులు. ప్రవక్తలందరికి నాయకులు. ప్రవక్తలందరిపై పరిపూర్ణతను, సంపూర్ణతను కల్గినవారు. ప్రవక్తల తలమానికం, మానవజాతికే మహోన్నతం గలవారు. వారిని అనుసరించువారికి అల్లాహ్ దర్శన భాగ్యం లభిస్తుంది. అంధాకారపు పరదాలు తొలిగిపోతాయి. ఈ ప్రపంచంలోనే స్వచ్ఛమైన మోక్షపు సంకేతాలు కనిపిస్తాయి. ఖుర్ఆన్ షరీఫ్ స్వచ్ఛమైన మరియు పరిపూర్ణమైన మార్గదర్శకాలు, సంకేతాలతో నిండియున్నది. తద్వారా సత్యబోధనలు, వివేకాలు లభిస్తాయి. మానవ చెడుఆలోచనల నుండి మనస్సు పవిత్రమవుతుంది. మానవుడు మూర్ఖత్వము, అలసత్వం, నిర్లక్ష్యము, అనుమానపు పరదాల నుండి మోక్షాన్ని పొందుతూ ఖచ్ఛితమైన నమ్మకస్థాయికి చేరుకుంటాడు. " (బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 557-558, అనుబంధం ప్రతి అనుబంధం)

మొత్తానికి అల్లాహ్ తాలా తన తేజస్సును, అనగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు ప్రకాశించు గ్రంథము, అన్ని రకాల విద్యా విజ్ఞానములకు మూల చెలిమ, మార్గదర్శకపు కిరణం, శాంతి సందేశమును అనగా ఖుర్ఆన్ కరీంను అవతరింపజేసి మానవ జాతిపై చాలా పెద్ద ఉపకారం చేశాడు. ఒకవేళ మానవులు ఈ గ్రంథం నుండి ప్రయోజనాన్ని పొందకుండా తమను నాశనం చేయునట్టి స్వార్థ ప్రయోజనాల సంకెళ్ళలో బంధించబడి ఉన్నచో అంతకు మించిన దురదృష్టకరం మరేదైనా ఉంటుందా?..

కావున ఒకవేళ తమ ఇహలోక జీవితాన్ని కాపాడదలచుకున్నచో, శాంతియుత జీవితాన్ని ఆశించుచున్నచో, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించబడిన అల్లాహ్ తాలా యొక్క ఈ గ్రంథాన్ని ఎల్లప్పుడు మనం మన ముందుంచుకోవాలి. యహది బిహిల్లాహు మనిత్తబఅ రిజ్వానహు సుబుల స్సలామి. ఈ తేజవంతమైన గ్రంథపు మార్గదర్శకాలను ఎల్లప్పుడు తమ ముందుంచుకోండి. ఈ తేజవంతమైన గ్రంథ మార్గదర్శకాలను స్వయముగా చదవండి, ఆచరించండి. అప్పుడే సబీలుస్సలాము పై నడుచువారు అవుతారు. శాంతిప్రదమైన మార్గాలపై నడుచు వారవుతారు. ఈ గ్రంథములో మానవ జాతి శాంతియుత జీవితాన్ని నాశనం చేయునట్టి ఎలాంటి ఆదేశం లేనేలేదు. ఈ సందేశాన్ని తమవారికి, ఇతరులకు అందించవలసిన బాధ్యత మనందరిది. ఈ సందేశమే ప్రపంచ శాంతికి మూలాధారం.

ఈ విప్లవాన్నే ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో పుట్టించారు. ఆచరణాత్మకముగా కూడ ఇజా ఖతబహుముల్ జాహిలూన ఖాలు

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

సలామా (ఫుర్ఖాన్: 64) అనగా వారికి మూర్ఖులు ఎదురైనప్పుడు మీకు శుభములు కలుగు గాకా! అని పలికి వెళ్ళిపోవునట్టి సమాజంను తయారు చేశారు. కావున నేడు మనం కూడ అలాంటి సమాజికులుగా తయారు కావాలి. అలాంటి వారిని ఈ ప్రపంచంలో తయారు చేయాలి. అప్పుడే మనం మరియు మన భవిష్యతరాల వారు కూడ సుఖముగా సంతోషముగా ఉంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు వారిపై ఉన్న పెద్ద బాధ్యత ఇది. కావున వారు తమ ఇళ్ళలో, తమ వీధులలో శాంతియుత వాతవరణంను నెలకొల్పవలసి యున్నది. అదే విధముగా ప్రపంచంలో కూడ శాంతి సామరస్యతలను పెంపొందించుకోవలసిన అవసరం ఉన్నది.

మన మనస్సులో స్వచ్ఛమైన దైవత్వం నిండియున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. అంతేగాకా ప్రపంచీకులను కూడ అప్పుడే మనం వారిని ఏకేశ్వరుడి ఆరాధనవైపు ఆహ్వానించగలము.

ఏకేశ్వర ఆరాధనను స్థాపించనంత వరకు ప్రపంచంలో శాంతిస్థాపన సాధ్యము కాదనేది ఖచ్చితమైన విషయం.

ఇంతకు ముందు కూడ ప్రస్తావించడం జరిగింది. సర్వాధికారిని తప్పకుండా స్వీకరించవలసి ఉంటుంది. ఆ సర్వాధికారి అల్లాహ్‌తాలాయే. ఆరాధనల భావాలను మనస్సులో స్థిరపర్చుకోనంత వరకు అతని ఆలోచనలే రావు. ఈ ఏకేశ్వర ఆరాధనను స్థాపించనంత వరకు యుద్ధాలు కొనసాగుతూనే ఉంటాయి. నిజమైన మిత్రసంబంధాలు ఏర్పడినప్పుడు, పరస్పరం ప్రేమానురాగాలు పంచుకున్నప్పుడు, సోదరభావాలు కల్గినప్పుడే ఈ యుద్ధాలు నిలిచిపోతాయి.

ప్రజలలో నిజమైన సోదరభావాలు ఏర్పడనంత వరకు శాంతి స్థాపన సాధ్యం కాదు. ఒకే ఆరాధ్యదైవాన్ని స్వీకరించనంత వరకు నిజమైన సోదరభావాలు ఏర్పడవు. ఏకేశ్వరుడైన అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకోనంత వరకు ఏర్పడవు. ఆ బోధనలు కూడ మనకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించాయి. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (ఫాతిహా: 2) అని నేర్పించాడు. ఖుర్‌ఆన్‌కరీంలో ఈ దుఆను నేర్పించినప్పుడు ప్రతి నమాజ్‌లో దీనిని పఠించాలని ఆదేశించాడు. తద్వారా ముసల్మానులలో సోదరత్వపు విశృత భావాలు పెరుగుతాయి. అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ పఠించినప్పుడు అల్లాహ్ తాలా యొక్క సంరక్షణ విశిష్టత అన్ని లోకాలపై వ్యాపించి ఉన్నదనే అవగాహన ఏర్పడుతుంది. ఈ పదాలను పఠించిన తరువాత మానవుని ఆలోచనలు విశృతమవుతాయి. అప్పుడు అతడు ఈ భూమండలం మరియు సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌ను స్తుతించుతాడు. అతడే క్రైస్తవులకు కూడ సంరక్షకుడు. హైందవులకు కూడ సంరక్షకుడు. యూదలకు కూడ సంరక్షకుడు. అలా అతడు ప్రతి ఒక్కరి సంరక్షకుడు. మానవుడు ఈ సూక్తులను పఠించినప్పుడు ఎవరిపట్ల ద్వేషాన్ని ప్రదర్శించడు. ఈ విషయాన్నే నేను ఒకసారి అమెరికాలో అన్యమతస్థుల సమావేశంలో ప్రస్తావించాను. అందుకు వారు ఇవి ఎంత గొప్ప బోధనలు. ఒకవేళ నిజముగా ఇస్లాం బోధనలు ఇవే అయినచో ఈ బోధనలు ఏ ముసల్మానుడి మనస్సులో ఎన్నడు ఎలాంటి ద్వేషాన్ని కల్పించవు. రబ్బుల్ ఆలమీన్ అనే పదాలు సర్వాన్ని తమ పరిధిలోకి తీసుకున్నాయి. ఈ భావాలే శాంతి స్థాపనకు తగిన అనేక మార్గాలను తెరుస్తాయి. అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌లో తెల్పిన విషయ మేమనగా, ఒకవేళ నిజమైన ఏకేశ్వర ఆరాధనను స్థాపించినచో, సకల లోకాల సంరక్షుడి నిజమైన స్మరణ మానవుని నోటి నుండి వెలువడినచో ఏ జాతి పట్ల అనగా క్రైస్తవుల పట్లగాని, హైందవుల పట్లగాని, యూదుల పట్లగాని ఏ మానవుని హృదయంలో కల్మషం, ఈర్ష్య, అసూయలు ఏర్పడవు.

ఒకవైపు వారి వినాశనాన్ని కోరుకుంటూ మరోవైపు వారిని చూసి అల్లాహ్ తాలాను స్మరించడం ఎలా సాధ్యమవుతుంది?. ఇలా ఎన్నడు సాధ్యం కాదు. నిజమైన దైవత్వంను కల్గినవారే నిజమైన శాంతిస్థాపనకు మూలకారకుడు అవుతారు. ఒకవేళ ముసల్మానులు ఈ సత్యాన్ని గ్రహించినచో, అందుకు అనుగుణముగా నడుచుకున్నచో, తమ జీవితాలను అలవర్చుకున్నచో ఈ ప్రపంచంలో నిజమైన శాంతిస్థాపకులు వారే అవుతారు. కాని అందుకు కూడ ఈ విషయాన్నే గుర్తుంచు కోవాలి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యదాసునితో తప్పకుండా మమేకం కావాలి.

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

అప్పుడే విజ్ఞానం, వివేకంనకు చెందిన సరైన అవగాహన ఏర్పడుతుంది.

కాని దీనికి తోడుగా నేను మరల తెల్పునదేమనగా, మనం మన పరిస్థితులను పరిశీలించుకోవాలని ఈ అంశం మనపై బాధ్యతను వేస్తుంది. కావున మన నమాజ్‌లలో మనం అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌ను కేవలం నోటితో చదివేవారము, మనస్సులో దాని భావమే లేని వారము కాకూడదు. ఒకవేళ మనస్సు , మేధస్సు ఈ భావనల నుండి ఖాళిగా ఉన్నచో మనం కూడ అల్లరులు, అలజడులను సృష్టించువారిలో పరిగణించబడుతాము. శాంతి, సామరస్యతలను వ్యాపింపజేయు వారిలో మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించువారిలో చేరువారము కాలేము.

కావున చాలా ఆలోచించవలసిన స్థానమిది. చాలా చింతించవలసిన స్థానమిది. చాలా శోధించవలసిన స్థానమిది. నేడు ప్రతి అహ్మదీ నిజమైన శాంతి స్థాపనను, సామరస్యతలను ప్రపంచంలో స్థాపించడం కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై తమ విశ్వాసాన్ని పటిష్టం చేసుకోవాలి. అల్లాహ్ అభిమానాన్ని తమ మనస్సులో సుస్థిరపర్చుకోవాలి. మరెవరి పట్ల ఆ స్థాయి ప్రేమాభిమానాలకు చోటు ఇవ్వకూడదు. అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన బోధనలను అనగా ఖుర్‌ఆన్ కరీంను తమ జీవిత ంలో బాగంగా చేసుకోవలెను. మన ప్రామాణికం ఈ స్థాయికి చేరుకున్నప్పుడు అనగా ఖుర్‌ఆన్ కరీం ప్రతి ఆదేశం మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఉపదేశంను మన ఆచరణలకు మరియు మాటలకు అనుగుణముగా చేసుకున్నప్పుడు మాత్రమే మనం ప్రపంచంలో ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని చేరవేయగలము. వారికి నిజమైన శాంతిస్థాపన రహస్యంను కేవలం బోధనల ద్వార తెలపడమే గాకుండా తమ ఆచరణల ద్వారా కూడ వారికి నేర్పించవచ్చును. ప్రపంచంలో నిజమైన శాంతి స్థాపనకు ఆదే ఆధారము. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవ అస్థిత్వాన్ని ప్రపంచంలో చాటి చెప్పుటకు కూడ ఆధారము. ఇస్లాంపై ఆరోపణలు చేయువారి నోటిని మూయించుటకు ఇది ఒక్కటే మార్గం. మొత్తానికి నేడు ఈ బాధ్యత మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌పై ఉన్నది. ఒకవేళ మనం కూడ కుటుంబ స్థాయి నుండి అంతర్జాతీయ్య స్థాయి వరకు మనం మన బాధ్యతలను నెరవేర్చనిచో మనం కూడ శాంతి సామరస్యముగా ఉండలేము. ప్రపంచ శాంతిబద్రతలకు ఆధారముగా నిలువలేము. అల్లాహ్ తాలా మనకు ప్రపంచాన్ని అంధాకారం నుండి బయటికి తీసుకవచ్చే భాగ్యాన్ని కల్పించుగాకా! అల్లాహ్ తాలా మనకు ఎంతో ఉత్తమముగా మన బాధ్యతలను నెరవేర్చు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

ఇప్పుడు మనం దుఆ చేద్దాం. దుఆలో అందరు జల్సాలో పాల్గొన్నవారందరికి జల్సా శుభములను అనుగ్రహించమని, ప్రతి ఒక్కరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆల వారసులుగా చేయమని, త్వరగా ప్రపంచంలో శాంతిని స్థాపించమని తద్వార మనం విశృత స్థాయిలో మన జల్సాలను నిర్వహించుకొనుటకు, అంతే వైభవంగా అన్ని రకాల చింతనల నుండి విముక్తిని పొంది జల్సాను నిర్వహించుకొనుటకు అవకాశాన్ని కల్పించమని దుఆలు చేయండి. అదే విధముగా ఈ జల్సాలు మన ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన దాహాన్ని తీర్చు అవకాశాన్ని కల్పించుగాకా!. మరియు వాస్తవానికి కూడతమ జీవితాలను ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా అలవర్చుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. అల్లాహ్ తలాలా ప్రేమానురాగాలను పొందువారము అవుదుము గాకా!? అల్లాహ్ తాలా ఇందుకు మనకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!.

దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు. జర్మని జల్సాలో పాల్గొన్నవారి సంఖ్య ముందుగా వినండి. తరువాత నినాదాలు చేయండి. మరల ఇలా తెలిపారు. జల్సాలో పాల్గొన్న వారి మొత్తం సంఖ్య 19, 782 మంది. అందులో మహిళలు 9,482 కాగా, పురుషులు 10, 300ల మంది. ప్రత్యక్షముగా కాకుండా ఇతర మాధ్యమాల ద్వారా జల్సాను సందర్శించిన వారి సంఖ్య, విన్నవారి సంఖ్య 40,000లకు పైబడి గలదు. మంచిది. ఇక తరువాత మీరు చేయవలసిన కార్యక్రమాన్ని కొనసాగించండి.

(అల్‌ఫజల్ వార్తపత్రిక ఇంటర్నేషల్ 27 సెప్టెంబర్ 2022కు కృతజ్ఞతలు)

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సానిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

# జుమా ప్రసంగము

ఈ మధ్య కాలంలో ఖుర్ఆన్ కరీం యొక్క ఉపకారములు, విశిష్టతలను గూర్చిన అంశాలపై జుమా ప్రసంగాలు కొనసాగుతున్నాయి. ఖుర్ఆన్ కరీం ఉపకారములను, విశిష్టతలను తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం ఒక సంపూర్ణ గ్రంథము.

ఒక విధముగా చెప్పదలచినచోఆత్మలు దుఆలు చేయగా స్వీకరించుట తన ప్రభావాన్ని చూపుతుంది. దుఆ స్వీకరించబడు వాగ్దానం ఖుర్ఆన్ మజీద్ అవతరణ రూపంలో పూర్తిగావించబడుతుంది. ఒకవైపు దుఆ ఉండగా మరోవైపు దాని ఫలితము పొందుపర్చబడి యున్నది. ఇది అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మరియు కృప.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు కాల ఆవశ్యకత ఒక నిదర్శనమైతే ప్రతిఫలము మాత్రము అల్ యౌమ అక్మల్తూ లకుంలో పేర్కొనడం జరిగింది. " అనగా ఆకాలంను చూసినచో, నాటి ప్రపంచ పరిస్థితులను చూసినచో అవే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు ఒక గొప్ప నిదర్శనం. ఎందుకనగా ఆ కాలంలో అవసరం ఉన్నది.

అనర్గాళము మరియు సరళత్వం ను (అందుకు సమపాటి ఎన్నటికి సాధ్యం కాదు) చూసినచో ఉదాహరణకు ఫాతిహా అధ్యాయంలో ఉన్నటు వంటి వరుస క్రమంను వీడి మరొక వరుస క్రమంను ఉపయోగించినచో ఈ క్రమంలో ఉన్నటు వంటి భావాలు, ఆకాంక్ష లక్ష్యాలు మరే ఇతర క్రమ వరుసలోపేర్కొనడం సాధ్యం కాదు.

మరొక సమావేశంలో ఈ విషయాన్ని ఇంకా వివరముగా తెలియజేస్తూ ఇలా పేర్కొన్నారు. తఫ్సీర్ ఏజాజుల్ మసీహ్‌ను గూర్చి ప్రస్తావించుతూ వ్యతిరేకులలో ఎవరికి కూడ ఈ పుస్తకానికిపోటీగా పుస్తకం వ్రాయి శక్తిని ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇది విశ్లేషణలను గూర్చిన విషయం. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సమావేశంలో ఈ చర్చలు జరుగుతుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు.

"సూటిగా, సత్యముగా, సాధారణ భాషలో ఖుర్ఆన్ షరీఫ్ ఉన్నది. అందులో ఎలాంటి సమస్యాత్మక అంశాలు లేవు. ఒక చక్కటి సన్మార్గము గలదు. అల్లాహ్ తాలాయే మనకు ఆ మార్గమును చూపించాడు. కావున ప్రజలు ఖుర్ఆన్ షరీఫ్‌ను చాలా శ్రద్ధతో చదవవలెను. అందులో పేర్కొనబడిన పాటించు ఆదేశాలు, పాటించకూడని ఆదేశాలను వేరు వేరు చేసి చూడండి. "

నిజానికి ఖుర్ఆన్ షరీఫ్ ప్రకారంగా చూసినచో మనం మన సృష్టికర్త, యజమాని, మన సకల సిరి సంపదలకు అధిపతి, కరుణామయుడు, దయాళువు, ప్రళయదినపు న్యాయాధిపతి అయినా అల్లాహ్‌ను విశ్వసించువారము. ఈ విషయంలో అనగా అతడు మనకు ఒక గొప్ప గ్రంథాన్ని, అది కూడ అల్లాహ్ యొక్క సరైన సుగుణాలను తెల్పునట్టివి గ్రంథమునకు మనకు అనుగ్రహించాడు. కావున విశ్వాసులు అల్లాహుకు కృతజ్ఞతలు తెల్పవలెను. ఇది అల్లాహ్ తాలా మనకు అందించిన ఒక గొప్ప వరము.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 మార్చి 2023, (10 అమాన్ 1402 హి.శం) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఈ మధ్య కాలంలో ఖుర్ఆన్ కరీం యొక్క ఉపకారములు, విశిష్టతలను గూర్చిన అంశాలపై జుమా ప్రసంగాలు కొనసాగుతున్నాయి. ఖుర్ఆన్ కరీం ఉపకారములను, విశిష్టతలను తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం ఒక సంపూర్ణ గ్రంథము. ఈ అంశంను గూర్చి వివరణాత్మకముగా తెలియజేస్తూ హుజూర్ (అ) ఒక చోట ఇలా పేర్కొన్నారు. "నేను నిజము చెబుతున్నాను. ఖుర్ఆన్ కరీం ఎంతటి సంపూర్ణ, సంక్షిప్త దైవ గ్రంథమనగా ఆ గ్రంథానికి సాటి మరే గ్రంథము కూడ నిలబడలేదు. " హుజూర్ (అ) ఉదాహరణను ఇస్తూ ఇలా తెలిపారు. " వేదాలలో హుదన్ లిల్ ముత్తఖీన్ అనే షరతుతో పోటీపడే సూక్తిఏదైన ఉన్నదా?. ఒకవేళ మాటల వరకే పరిమితమై, ఫలితము శూన్యమైనచో అనగా దాని ఫలములు మరియు ఫలితాలు లేకున్నచో ప్రపంచీకులందరు ఏదో ఒక విధముగా దేవున్ని ఆరాధిస్తున్నవారే అవుతారు. భక్తి, శ్రద్ధ, దానధర్మాలవంటి వాటిని మంచివిగానే భావిస్తారు. ఏదో ఒక రూపంలో వీటిని ఆచరిస్తారు. అలాంటప్పుడు మరి వేదాలు అవతరించి ప్రపంచానికి చేసిన మేలు ఏమిటి?. " ఇక్కడ హైందవులకు ఈ సమాధానంను ఇస్తున్నారు. " లేదా వేదాలను విశ్వసించని జాతులలో పుణ్యకార్యములు చేయు లక్షణాలు పూర్తిగా అంతరించిపోయాయని నిరూపించండి. లేదా మరేదైన ప్రత్యేకమైన విశిష్టతను చూపించండి. " మరల ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ ఆది నుండి మానవ ఆత్మ ఆకాంక్షించు ప్రగతిని అనుగ్రహించు వాగ్దానం చేస్తుంది. ఈ క్రమంలోనే ఫాతిహా అధ్యాయంలో ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ (ఫాతిహా:6) అని బోధించడం జరిగింది. అంతేగాకా మీరు ఈ దుఆలను చేయండి. అనగా ఓ అల్లాహ్! మేము సన్మార్గంలో నడుచుటకు తగిన మార్గదర్శకం చేయుము. " ఈ దుఆను కూడ నేర్పించడం జరిగింది. అనగా మార్గదర్శకం చేయుము అని దుఆ నేర్పించినపుడు నేను సన్మార్గంలో నడిపిస్తాను అని వాగ్దానం చేసినట్లు అవుతుంది. మరల ఇలా తెలిపారు. " ఆ సన్మార్గం ఎలాంటిదనగా, నీ అనుగ్రహాలు, శుభములను పొందిన సన్మార్గమై ఉండాలి. ఈ దుఆతో పాటు బఖరహ్ అధ్యాయపు మొదటి సూక్తిలోనే ఈ శుభవార్తను అందించడం జరిగింది. జాలికల్ కితాబు లారయిబ ఫీహి హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖరాహ్: 3)" మార్గదర్శకం పొందు దుఆను నేర్పించినప్పుడు దానిని పొందడం కోసం ఒక ప్రణాళికను కూడ రూపొందించింది. అందుకు అనుగుణముగా నడుచుకోండి అని తెలిపింది. ఈ గ్రంథాన్ని అనుసరించడం వలన మీకు , నిష్టాపరులకు మార్గదర్శకం లభిస్తుంది. " ఒక విధముగా చెప్పదలచినచోఆత్మలు దుఆలు చేయగా స్వీకరించుట తన ప్రభావాన్ని చూపుతుంది. దుఆ స్వీకరించబడు వాగ్దానం ఖుర్ఆన్ మజీద్ అవతరణ రూపంలో పూర్తిగావించబడుతుంది. ఒకవైపు దుఆ ఉండగా మరోవైపు దాని ఫలితము పొందుపర్చబడి యున్నది. ఇది అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మరియు కృప. అల్లాహ్ ఇలాగే తెల్పినాడు. కాని విచారం ఏమిటనగా ప్రపంచీకులు దీని నుండి అజ్ఞానంలో, అజ్ఞాతంలో ఉన్నారు. ఈ గ్రంథం నుండి దూరముగా ఉంటూ వినాశనానికి గురైపోతున్నారు. "

మరల వారు ఇలా తెలిపారు. " నేను మరల ఇలా తెల్పుచున్నాను. అల్లాహ్

తాలా ఖుర్ఆన్ ప్రారంభములోనే నిష్టాపరుల లక్షణంను గూర్చి వివరిస్తూ వారిని ఒక సాధారణ లక్షణంలో పరిగణించాడు. కాని మానవుడు ఖుర్ఆన్ మజీద్‌ను విశ్వసించి దానిని తన మార్గదర్శకంనకు మూలముగా భావించి, అందుకు అనుగుణముగా నడుచుకున్నచో వారు హుదన్‌లిల్ ముత్తఖీన్ (బఖరహ్: 3)లో పేర్కొనబడిన మార్గదర్శకత్వపు ఉన్నత స్థాయిలను, అంతస్థులను చేరుకుంటారు. ఖుర్ఆన్ కరీం యొక్క ఈ నిర్ధిష్ట లక్ష్యంను తెలుసుకున్నచో పదాలలో వర్ణించలేని ఎంతో మాధుర్యం మరియు సంతోషం లభిస్తుంది. ఎందుకనగా తద్వారా అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం మరియు ఖుర్ఆన్ మజీద్ యొక్క సంపూర్ణతను గూర్చి స్పష్టముగా అర్థమవుతుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 317-318, ఎడిషన్ 1984)

మరల ఖుర్ఆన్ కరీం బోధనలు పరిపూర్ణమైన బోధనలు అని తెలియజేస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఆ<sup></sup> హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు కాల అవశ్యకత ఒక నిదర్శనమైతే ప్రతిఫలము మాత్రము అల్ యౌమ అక్‌మల్‌తూ లకుంలో పేర్కొనడం జరిగింది. " అనగా ఆకాలంను చూసినచో, నాటి ప్రపంచ పరిస్థితులను చూసినచో అవే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు ఒక గొప్ప నిదర్శనం. ఎందుకనగా ఆ కాలంలో అవసరం ఉన్నది. ఆ తరువాత ఆ అవతరణ యొక్క ఫలితాన్ని చూసినచో, బోధనల స్థాయిని చూసినచో అవి అల్ యౌమ అక్‌మల్‌తు లకుంలో పొందుపర్చడం జరిగింది. మరల ఇలా తెలిపారు. " ఒక విధముగా చూసినచో ఇది ప్రవక్తుత్వ భాగమునకు రెండవ ప్రతిఫలము. పరిపూర్ణత అంటే ఇక్కడఅధ్యాయాల అవతరణ ఒక్కటే కాదు, మనస్సుతత్వాన్ని పరిపూర్ణం చేయడం, మనస్సును పవిత్రంగా మార్చడం. " ఖుర్ఆన్ కరీంను అవతరింపజేశాడు. బోధనలు అందించడం జరిగింది. గ్రంథాన్ని అందించడం జరిగింది. ఇవే పరిపూర్ణత కావు. పరిపూర్ణత అనగా మానవ మనస్థత్వంను కూడ పరిపూర్ణతకు చేర్చాలి. అందుకు అనుగుణముగా నడుచుకొనువారిని పరిపూర్ణ మానవులుగా తీర్చిదిద్దింది. హృదయాన్ని పవిత్రం చేసింది. వారి మనస్సులను పవిత్రం చేసింది. మరల ఇలా తెలిపారు. " అనాగరికుల నుండి మానవులుగా, ఆ తరువాత మేధావులుగా, గుణవంతులుగా, ఆ తరువాత దైవజనులుగా తీర్చిదిద్దింది. మనస్సును పవిత్రం చేసి, మనస్సు యొక్క సామాజిక, సాంప్రదాయ ఉన్నత స్థాయిలను అధిష్టింప జేసింది. " మానవులకు సాంప్రదాయబద్ధమైన ఉన్నత మార్గలను కూడ నేర్పించింది. మనస్సు పవిత్రం చేసుకొను గొప్పగొప్ప విధానాలను నేర్పించింది. వారిని అత్యున్నత స్థాయికి చేర్చింది. " మరలఅదే విధముగా దైవ గ్రంథాన్ని కూడ పరిపూర్ణం మరియు సంపూర్ణంగా చేయడం జరిగింది. " మరల ఇలా తెలిపారు. "ఎంతగా అనగా ఖుర్ఆన్‌లో పేర్కొనబడని సత్యం, నిదర్శనము లేనేలేదు. నేను అగ్నిహోత్రితో పదే పదే మాట్లాడాను. " ఇతడు హిందువుల మతపరమైన ఒక వర్గపు స్థాపకుడు. గతంలో అందరు ఒకే మతస్థులుగా ఉండేవారు, ఆ తరువాత తమకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అతడే చాలా సార్లు చర్చలు జరిపాడు. మరల ఇలా తెలిపారు. నేను అతనికి పదే పదే చెప్పాను. "ఖుర్ఆన్ కరీంలోనే ఏదేని సత్యనిదర్శనాన్ని చూపించుము అని కోరాను. కాని అతడు చూపించలేక పోయాడు. అదే విధముగా ఒకానొక కాలంలో నేను బైబిల్‌ను అధ్యాయణం చేసి చూశాను. క్రైస్తవులు ఏయే ఏయే ఆంశాలను చూసి గర్విస్తుంటారో ఆయా అంశాల సత్యములన్నియు పరిపూర్ణముగా ఎంతో వివరణాత్మకముగా ఖుర్ఆన్ మజీద్‌లో పేర్కొనబడడం జరిగింది. కాని విచారం ఏమిటంటే ముసల్మానులు ఆయా అంశాలవైపు దృష్టినే సారించడం లేదు. వారు ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధతోనే పారయణం చేయడం లేదు. వారి హృధయాలలో ఖుర్ఆన్ పట్ల ఎలాంటి గౌరవం, ప్రాముఖ్యత లేనేలేవు. లేనిచో ఇది ఎంతటి గర్వించదగిన ఆంశం అనగా దీనికి సాటి మరే మతాలలో కూడ మనకు కనిపించదు. "

మరల ఇలా తెలిపారు. " మొత్తానికి అల్‌యౌమ అక్‌మల్‌తు లకుం దీనుకుం (మాయిదా:4) అనే సూక్తి రెండు విశిష్టతలను కల్గియున్నది. ఒకటి మిమ్ములను పవిత్రులుగా తీర్చిదిద్దడం జరిగింది." మిముమలను పవిత్రులను చేసింది. " రెండవది ఈ గ్రంథాన్ని పరిపూర్ణం చేయడమైనది. " సంపూర్ణ గ్రంథము మీపై అవతరించింది. మరల ఇలా తెలిపారు. " తెలిపారు. ఈ సూక్తి శుక్రవారం రోజున అవతరించింది. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హుతో ఒక యూదుడు ఈ సూక్తి అవతరించిన రోజును మేము పర్వదినముగా జరుపుకునేవారము అని అన్నాడు. " ఇది ఎంతో పరిపూర్ణమైన సూక్తి, ఎంతో ప్రభావ వంతమైన సూక్తి కావున దాని అవతరణ రోజును మేము పండుగా రోజుగా జరుపుకునేవారము అని ఆ యూదుడు హజ్రత్ ఉమర్ రజితో అన్నాడు. " అందుకు హజ్రత్ ఉమర్ రజి శుక్రవారం కూడ పండుగరోజే " అనగా శుక్రవారం రోజున ఈ సూక్తి అవతరించినది. "కావున మేము ఆరోజును పండుగా రోజుగానే జరుపుకుంటాము. కాని అనేక మందికి ఈ పండుగను గూర్చిన అవగాహన లేదు అని సమాధానం ఇచ్చారు. ఇతర పండుగలకు నూతన వస్త్రాలను ధరిస్తారు. కాని ఈ పండుగ రోజుకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వడం లేదు. మాసిపోయిన, మురికిపట్టిన దుస్తువులతోనే వస్తుంటారు." జుమా ప్రాధాన్యతను కూడ వారు రజి ఎంతో స్పష్టముగా తెలియజేశారు. జుమా నమాజ్ చదవడం ఎంత ముఖ్యమో తెలిపారు. మరల ఇలా తెలిపారు. " నా దృష్టిలో ఈ పండుగా ఇతర పండుగల కంటే ఎంతో ప్రాధాన్యతను కల్గినది. " అనగా జుమా కొరకు కూడ ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. జమాలో పాల్గొనుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. అంతేగాని సంవత్సరానికి ఒకసారి పండుగ నమాజ్ చదవడం కాదు. మరల తెలిపారు. " ఈ పండుగ కోసమే జుమా అధ్యాయము అవతరించినది. అందుకే నమాజ్ కూడ సగమే చేయబడుతుంది. పైగా జుమా రోజున సాయంత్రం అసర్ సమయంలో ఆదమ్ జన్మించాడు. ఈ పండుగా ఆ కాలమాణాన్ని కూడ తెలియ జేస్తుంది. అనగా ఈ పండుగ రోజునే మొదటి మానవుడు జన్మించాడు. ఖుర్ఆన్ కరీం కూడ ఈ రోజునే పరిపూర్ణతకు చేరుకున్నది. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 399, ఎడిషన్ 1984)

ఖుర్ఆన్ కరీం హదీస్‌లపై ఆధిక్యతను కల్గియున్నది అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " ముసల్మానులలో అధికులు చేయు పొరపాటు ఏమిటనగా, వారు హదీసులకు ఖుర్ఆన్‌పై ప్రాధాన్యతనిస్తుంటారు. నిజానికి ఇది తప్పుడు పద్ధతి. ఖుర్ఆన్ షరీఫ్ ఖచ్చితమైన నమ్మకం కల్గిన గ్రంథం. కాని హదీసులు ఖచ్చితమైన నమ్మకాన్ని కల్గినలేవు. " ఖుర్ఆన్ కరీం బోధనలు సత్యమైన, విశ్వసించదగిన బోధనలు. కాని హదీస్‌లలో పేర్కొనబడిన ఆంశాలను గూర్చిఅంత ఖచ్చితముగా చెప్పలేము. చాలా కథనాలను చాలా సంవత్సరాల తరువాత కూర్పు చేయడం జరిగింది. ఇలా తెలిపారు. " హదీస్ ఖాజి కాదు. ఖుర్ఆన్‌యే హదీస్‌లపై ఖాజి. " తీర్మాణం చేయడం ఖుర్ఆన్ బాధ్యత. " హాc హదీస్‌లను ఖుర్ఆన్ విశ్లేషణలుగా పేర్కొనవచ్చును. " అనేక హదీసుల ద్వారా సూక్తుల విశ్లేషణలు మనకు లభిస్తాయి. "కావున ఖుర్ఆన్‌కు తగిన ప్రాధాన్యతను ఇవ్వవలెను. ఖుర్ఆన్ షరీఫ్‌కు భిన్నముగా లేనంత వరకు, అనుగుణముగా ఉన్నంత వరకు హదీస్‌లను విశ్వసించ వచ్చును. కాని ఒకవేళ ఖుర్ఆన్‌కు భిన్నముగా ఉన్నచో వాటిని హదీస్‌లుగా భావించలేము. వాటిని తప్పుడు కథనాలుగా పేర్కొనవచ్చును. కాని ఖుర్ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకోవడానికి హదీస్ అవసరం తప్పని సరిగా ఉన్నది. " కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా హదీస్‌లలో అనేక హదీసుల ద్వారా అనేక సూక్తుల విశ్లేషణలు వెలుగులోకి వస్తాయి. కొంత మంది ప్రముఖ అనుచరుల కథనాలు కూడ ఆయా హదీసులలో గలవు. కావున వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. కాని హదీస్‌లు ఖుర్ఆన్ బోధనలకు భిన్నముగా ఉండకుండా చూసుకోవలెను. మరల ఇలా తెలిపారు. "ఖుర్ఆన్ షరీఫ్‌లో అవతరించబడిన దైవాదేశాలను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మకముగా చూపించారు. అందుకు ఒక ఉదాహరణను నిలిపారు. ఒకవేళ ఈ ఉదాహరణయే లేకునన్నచో ఇస్లాం ఎవరికి అర్థమయ్యేది కాదు. కాని మొత్తానికి ఖుర్ఆన్‌యే ఆధారం.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

కొందరు దైవ స్వప్న సందర్శకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఎవరు వినలేని హదీస్‌లను నేర్చుకుంటున్నారు. లేదా నేడు అందుబాటులో ఉన్నటు వంటి హదీస్‌లను బలపర్చుకుంటున్నారు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 363-364, ఎడిషన్ 1984)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను గూర్చి ఇలా పేర్కొన్నారు. నేను కూడ కొన్ని హదీసులను స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేర్చుకున్నాను. "

(సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 550, కథనము సంఖ్య 572)

మరల ఖుర్‌ఆన్ యొక్క అనర్గళమును గూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు.

" ఖుర్‌ఆన్ షరీఫ్.... వాక్యపరంగా ఎంతటి అనర్గళముగా, అనుకూలముగా, మృదుత్వంగా, రమణీయముగా ఉన్నదనగా ఒకవేళ అరబి భాషలో, వ్యాకరణంలో మంచి పట్టు, అనుభవం గల ఏ ఆరోపకుడినైన, ఇస్లాంను తీవ్రముగా వ్యతిరేకించు వాడినైన ఒక రాజు పిలిపించి, అతనికి ఒకవేళ ఒక జీవిత కాలాన్ని అనగా సుమారు 20 సంవత్సరాల సమయాన్ని కేటాయిస్తూ పూర్తి ఖుర్‌ఆన్ కరీంను కాకుండా ఖుర్‌ఆన్ కరీంలోని ఏదేని ఒక అధ్యాయం నుండి రెండు , మూడు పుటలను తీసుకొని అందుకు సమానమైన లేదా అంతకంటే గొప్పగానైన వాక్యములను లిఖించమని ఆదేశించినచో. ఆ వాక్యములు తమ పూర్తి పరిపూర్ణతను, ఆంతర్య భావాలను కల్గినవై యుండి, ఎంతో స్పష్టముగా అనర్గళముగా ఖుర్‌ఆన్ వాక్యముల వలే ఉండాలని ఆదేశించినచో, అంతకన్న తక్కువగా ఉన్నచో అలా లిఖించకున్నచో అతనికి మరణశిక్ష విధించబడుతుందని ప్రకటించినా కూడ అతనికి మరణ భయం ఉన్నప్పటికి, ఒకవేళ అతనికి వందలాది మంది విజ్ఞానవేత్తలు, వ్యాకరణకర్తలు సహకారంను అందించిన అతడు ఎన్నడు కూడ ఆయా వాక్యములకు సమానమైన వాక్యములను లిఖించలేడు."

(బరాహీనే అహ్మదియ్య రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 286-297)

ఇప్పుడు ఒకవైపు భయం కూడ ఉన్నది. ఇలా తెలిపారు. పాలనాధికారి నుండి అతనికి 20 సంవత్సరాల సమయాన్ని కేటాయించిఖుర్‌ఆన్‌కు సమానమైన గ్రంథాన్ని తయారు చేసుకొని రమ్మని ఆదేశించినకూడ, కొన్ని వాక్యాలనే లిఖించుకొని రమ్మని ఆదేశించినా కూడ. అతడు తీసుకరాలేడు. ఇది ఖుర్‌ఆన్‌కు ఉన్నటు వంటి ప్రావీణ్యత, సరళత. హుజూర్ (అ) తెలిపారు. ఇది కేవలం ఊహ జనకం, అసత్య వాక్యం కాదు. నిజానికి చెప్పదలచినచో ఖుర్‌ఆన్ గ్రంథము అవతరించిన నాటి నుండి నేటి వరకు ప్రపంచానికి ఈ చాలెంజ్‌ను విసురుతూనే వస్తుంది. మీరు ఇలాంటి గ్రంథాన్ని తీసుకరండి. నేటి కాలంలో కొందరు ఇస్లాం వ్యతిరేకులు ఖుర్‌ఆన్‌కు సమానమైన గ్రంథాన్ని తయారు చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక వార్తను వారు వదులుతూనే ఉంటారు. పైగా మేము ప్రతీకను తీసుకవస్తాము అని వాగ్దానం చేస్తుంటారు. కాని ఖుర్‌ఆన్ కరీంలో ఉన్న అనర్గళము, సరళత్వమునకు సమీపంనకు కూడ చేరుకోలేక పోతున్నారు. కేవలం వాగ్దానాలు మాత్రమే చేస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచున్నారు.

"అనర్గళము మరియు సరళత్వం ను (అందుకు సమపాటి ఎన్నటికి సాధ్యం కాదు) చూసినచో ఉదాహరణకు ఫాతిహా అధ్యాయంలో ఉన్నటు వంటి వరుస క్రమంను వీడి మరొక వరుస క్రమంను ఉపయోగించినచో ఈ క్రమంలో ఉన్నటు వంటి భావాలు, ఆకాంక్ష లక్ష్యాలు మరే ఇతర క్రమ వరుసలోపేర్కొనడం సాధ్యం కాదు. మరే అధ్యాయమును తీసుకున్న కూడ చివరికి ఖుల్ హువ ల్లహు అహద్( ఇఖ్లాస్: 2)ను తీసుకున్న కూడ. ఇందులో ఎంతో మృదుతత్వాన్ని, సున్నితత్వాన్ని దృష్టియందుంచుకొని ఎన్నో వాస్తవాలను, నిజాలను పేర్కొనడం జరిగింది. కావున వాటిని మరెవరు కూడ అలా పేర్కొనలేరు. ఇది ఖుర్‌ఆన్ యొక్క అద్భుతమే. నాకు చాలా ఆశ్చర్యమేయు విషయమేమనగా, కొందరు మూర్ఖులు మఖామతే హరీరి మరియు సబఅ మోఅల్లుఖ లను " ఇవి రెండు పుస్తకాలు. " అసాధారణమైనవి, అద్భుతమైనవి అని పేర్కొంటారు. " చాలా గొప్పగా ఈ పుస్తకాలు ఉన్నాయని అంటారు. వాటికి సమానం మరేవి లేవంటారు. మరల ఇలా తెలిపారు. " ఆ విధముగా ఖుర్‌ఆన్ కరీంపై దాడి చేయాలని చూస్తుంటారు. అలాంటి వారు ఇంత చిన్న విషయాన్ని అర్థం చేసుకోవడమే లేదు. అనగా మొదటిది హరీరిని రచించిన కవి ఎక్కడ కూడ అది అసాధారణమైనది అని వాగ్దానం చేయలేదు. రెండవ విషయం ఏమిటనగా హరీర రచయిత స్వయముగా ఖుర్‌ఆన్ యొక్క విశిష్టతను అంగీకరించాడు. ఇవియే గాకుండా విమర్శకులు సత్యమును, ధర్మమును దృష్టియందుంచుకోవడం లేదు. వారు వాటిని వదిలి పెట్టి కేవలం పదాల వైపు దృష్టిని మళ్ళిస్తున్నారు. పైన పేర్కొనబడిన పుస్తకాలు సత్యం మరియు వివేక రహితముగా ఉన్నాయి. విశిష్టతలో ఉండే మహత్యమేమనగా అన్ని రకాల సుగుణాలను అది కల్గియుండాలి. అనర్గళమును, సరళత్వంను కూడ వదులుకోకూడదు. సత్యంను, నిజాయితిని కూడ వదులుకోకూడదు. ఈ మహత్యం కేవలం ఖుర్‌ఆన్‌కే అంకితమై యున్నది. " అనర్గళముగా, సరళముగా ఉన్నది. నిజాయితి మరియు వివేకతను కల్గియున్నది. " అవి సూర్యుని వలే కాంతిని వెదజల్లుతున్నాయి. అన్ని కోణాలలో తనలో ఒక అద్భుత శక్తిని కల్గియున్నది. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 84-85,ఎడిషన్ 1984)

మరల ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క మహత్యంను, సరళత్వం, అనర్గళతకు పోటిగా ఫాద్రి ఫండర్ ఒకసారి హరీరి మరియు అబూల్ ఫజల్ మరియు ఆంగ్లభాషకు చెందిన కొన్ని పుస్తకాలను ప్రవేశపెట్టాడు. చాలా కాలం క్రితం నాటి విషయం. ఆ కాలంలో కూడ ఇతడు అబద్ధం అడుచున్నాడని నేను గ్రహించాను. ఎందుకనగా ముందుగా ఆయా పుస్తకాలను రచించిన వారు ఎవరు కూడ వారి రచనలు అద్భుతమైనవని ఎక్కడ వాగ్దానం చేయలేదు. పైగా వారు స్వయముగా తమ అజ్ఞానంను కూ స్వీకరించేవారు. ఖుర్‌ఆన్ షరీఫ్‌ను ఎల్లప్పుడు ప్రశంసించేవారు. రెండవ విషయానికి వచ్చినచో వారి పుస్తకాలలో అర్థాలు ఆయా పదాలను అనుసరించి ఉంటాయి. కేవలం పదాలను సమకూర్చుతుంటారు. ఖాఫియా పంక్తి కొరకు ఒక అక్షరానికి భిన్నముగా మరోక అక్షరాన్ని వెదుక్కొవలసి ఉంటుంది. పైగా వారి రచనలో వివేకం, విజ్ఞత ఏమియు ఉండవు. కాని ఖుర్‌ఆన్ షరీఫ్‌లో మాత్రం వివేకం, విజ్ఞతతో నిండియున్నది. " సత్యం ఉన్నది. వివేకం ఉన్నది. కేవలం పదాల కలయిక మాత్రమే లేదు. అందులో రూపాన్ని కల్పించబడలేదు. ఇలా తెలిపారు. " వాస్తవానికి వచ్చినచో సత్యం మరియు వివేకంతో కూడిన పదాలతో వరస క్రమాన్ని సరైన పద్ధతిలో రూపొందించడం అనేది దేవుని సహాయ సహకారాలతోనే సాధ్యం అవుతుంది." ఇది ముఖ్యమైన అంశం. సత్యం, వివేకం రెండు ఉండాలి. వరుసక్రమం కూడ సరిగా ఉండాలి. అప్పుడే దైవ సహాయ సహకారాలు న్నాయని తెలుస్తుంది. " అలా కానిచో మానవ రచనలు చూసినచో అవి హరీరి వలే ఉంటాయి."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 205, ఎడిషన్ 1984)

మరొక సమావేశంలో ఈ విషయాన్ని ఇంకా వివరముగా తెలియజేస్తూ ఇలా పేర్కొన్నారు. తఫ్సీర్ ఏజాజుల్ మసీహ్‌ను గూర్చి ప్రస్తావించుతూ వ్యతిరేకులలో ఎవరికి కూడ ఈ పుస్తకానికిపోటిగా పుస్తకం వ్రాయి శక్తిని ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇది విశ్లేషణలను గూర్చిన విషయం. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సమావేశంలో ఈ చర్చలు జరుగుతుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్ అద్భుతమైన గ్రంథం అనబడుటలో రెండు అభిమతాలు గలవు. మొదటి ది అల్లాహ్ తాలా వ్యతిరేకుల శక్తిని బలహీన పరిచాడు. అనగా ఆ సమయంలో పోటిలో నిరూపించి చూపుటకు వారికి అట్టి భాగ్యాన్ని కల్పించలేదు. రెండవ అభిమతం ఏమిటనగా సత్యమైనది, నిజాయితి గలది. పటిష్టమైన ధర్మము. మనది కూడ అదే అభిమతం. అదేమనగా వ్యతిరేకులు పోటి పడుటకు భయపడేవారు. నిజానికి వారి విజ్ఞానం, విద్య వారి నుండి దూరం చేయడం జరిగింది. ఖుర్‌ఆన్ కరీం మహత్యం నేను వ్రాసిన ఖుర్‌ఆన్ విశ్లేషణ ద్వారా స్పష్టముగా తెలుస్తుంది. అర్థమవుతుంది. వేలాది వ్యతిరేకులు అక్కడే

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

ఉన్నారు. వారందరు ధార్మిక విద్యావంతులుగా పేరు పొందినవారు. వారిలో పౌరుషం పుట్టించు ఎ న్నో పదాలను ప్రకటనలో ప్రచురించడం జరిగింది. కాని ఈ విశ్లేషణలకు పోటిగా విశ్లేషించు సహసం ఏ ఒక్కరు కూడ చేయలేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 217-218, ఎడిషన్ 1984)

కావున హుజూర్ (అ) గారి రచనలను మనం ఈ కోణంలో కూడ అనగా ఖుర్‌ఆన్ కరీంను అర్థం చేసుకోవాలనే భావనలతో మనం చదవాలి. మరొక సందర్భములో హుజూర్ (అ) ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌కు అనుగ్రహించిన మహత్యములను చూసినచో అవి అత్యున్నతమైన సుగుణాలను కల్గిన బోధనలతో, సామాజిక విధానాలతో నిండియున్నవి. ఏ మానవుడు కూడ ఆ గ్రంథపు సరళత్వం, అనర్గాళత్వనకు సాటిని తీసుకరాలేడు. రహస్య విషయాలు, భవిష్యవాణులతో కూడియున్న మహత్యంతో నిండి యున్నది. ఆ కాలంలో ఏ నేర్పరి కూడ ఎన్నడు ఎలాంటి వాగ్దానం చేయడం లేడు. " అనర్గాళముగా, సరళముగా ఉన్నది, గోప్యరహస్యములు, భవిష్యవాణులతో నిండి యున్నది. ఇలాంటి వాటిని ఏ మాంత్రికుడు చూపించలేడు. ఏ మాంత్రికుడు కూడ ఇలాంటి మహత్యమును చూపించలేడు, చూపిస్తానని వాగ్దానం చేయలేడు. ఇలా తెలిపారు. " ఈ విధముగా అల్లాహ్ తాలా మా సంకేతాలకు ఒక స్పష్టతను అనుగ్రహించాడు. తద్వారా ఎవరికి కూడ ఎలాంటి సాకు, కారణం వెదుకుటకు అవకాశమే ఉండదు. ఈ విధముగా అల్లాహ్ తాలా కూడ తన సంకేతాలను ఎంతో స్పష్టముగా చూపించాడు. తద్వారా ఏ ఒక్కరిలో కూడ ఎలాంటి అనుమానం, అపోహలు కలుగకూడదని భావించాడు. " (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 172, ఎడిషన్ 1984)

మరల ఖుర్‌ఆన్ కరీం యొక్క సరళత్వంను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ప్రజల వాకుచాతుర్యం, భాషా విధానం ఆయా పదాలకు అనుగుణముగా ఉంటుంది. అందులో పదాల క్రమపద్దతి తప్ప మరేమి ఉండదు. ఉదాహరణకు ఒక అరబ్బుడు ఇలా వ్రాసాడు. సఫర్‌తు ఇలా రూమి వ అనా అలా జమలిన్ మాలూమిన్. అనగా నేను రోమ్‌కు బయలుదేరాను. ఈ క్రమంలో నేను మూత్రం పోయలేని ఒంటెపై ప్రయాణించాను. ఈ పదాలు కేవలం క్రమపద్దతి కోసమే ఉపయోగించడం జరిగింది. కాని ఖుర్‌ఆన్ షరీఫ్ మహత్యంను చూసినచో అందులో ప్రతి అక్షరం ముత్యాల వలే పొందుపర్చడం జరిగింది. ఆయా అక్షరాలను వాటి వాటి స్థానాలలో సమకూర్చడం జరిగింది. ఏ అక్షరాన్ని కూడ ఒక చోటు నుండి వేరొక చోటుకు మార్చలేము. ఏ అక్షరాన్ని మరోక అక్షర స్థానములో మార్చలేము. అయినా కూడ ఆయా పదాలలో క్రమపద్దతి, వాకుచాతుర్యం, సరళత్వంలు అన్ని సమపాళ్ళలో ఉన్నాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 172-173 ఎడిషన్ 1984)

మరల ఖుర్‌ఆన్ కరీం యొక్క వాక్యనిర్మాణాన్ని వర్ణించుతే ఇలా తెలిపారు. ఒక సమావేశంలో హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఇక్కడ బహిర్గత మవుతున్న సంకేతాలు, చిహ్నాలు అన్ని వాస్తవానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చెందిన మహత్యములు, అద్భుతాలు, భవిష్యవాణులే ఖుర్‌ఆన్ షరీఫ్‌లో భవిష్యవాణులుగా పేర్కొనబడ్డాయి. ఎందుకనగా ఇవి హుజూర్ (స) అనుసరణ మరియు ఖుర్‌ఆన్ షరీఫ్ బోధనల ప్రతిఫలములు. పైగా నేటి కాలంలో ఏ మతస్థులు కూడ తమ మతంను అనుసరిస్తూ, విధేయతను చూపిస్తూ తాము కూడ భవిష్యవాణులు చేస్తాము అని వాగ్దానం చేయలేడు. లేదా తాను మహత్యములను ప్రదర్శిస్తాను అని చెప్పలేడు. అందుకే ఈ కోణంలో చూసినచో ఖుర్‌ఆన్ షరీఫ్ మహత్యం అన్ని గ్రంథాల మహత్యములపై ఆధిక్యతను కల్గియున్నది. " హుజూర్ (అ) ప్రదర్శించిన మహత్యములు కూడ ఖుర్‌ఆన్ షరీఫ్ మహత్యముల, ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణల వలనే బహిర్గతమైనాయి. మరల ఇలా తెలిపారు. " మరల ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క విశిష్టత, సరళత్వం ఉన్నత స్థాయికి చెందినది. అందరు ఆమోదించదగినది. న్యాయబద్ధత గల శత్రువు కూడ అంగీకరించదగినది. ఖుర్‌ఆన్ షరీఫ్ ఫఅతూ బి సూరతిన్ మిన్ మిస్‌లిహీ (బఖరహ్: 24) అని వాగ్దానం చేసింది. కాని నేటి వరకు ఎవరితో కూడ ఇది సాధ్యం కాలేదు. అందుకు తగిన ఉదాహరణను తీసుకరాలేదు. " ఇది ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క వాగ్దానం. ఇలాంటి మరొక అధ్యాయంను తీసుకరమ్ము. " ఎంతో వివరణాత్మకముగా, ఉన్నతముగా సంభాషించే అరబ్బులు కూడ ఈ పోటిలో పాల్గొనుటకు సహసించలేదు. నిజానికి వారు ప్రత్యేక సందర్భాలలో పెద్ద పెద్ద సమావేశాలను ఏర్పాటు చేసి వారి మధ్య తమ కవితలను వినిపిస్తుంటారు. అదే విధముగా ఖుర్‌ఆన్ షరీఫ్ సరళత్వం, అనర్గాళంలో కేవలం పదాల అమరికకే ప్రాధాన్యత నివ్వడమే కాకుండా " ఆ విధానాన్ని అనుసరించరించలేదు."వాటి అర్థాలు, భావాలను లెక్కచేయలేదని కాదు. ఏ విధముగానైతే అత్యుత్తమ పదాలను ఒక మహత్యవంతమైన క్రమంలో అమర్చడం జరిగిందో అదే విధముగా వాస్తవాలను మరియు విజ్ఞానములో అందులో పొందుపర్చడం జరిగింది. ఈ మహత్యముతో కూడిన వివేకములను విజ్ఞానములను వివరించడం, సరళతను, వాక్యప్రబంధమును సమర్చూడం మానవునితో అయ్యే పని కాదు. "

మరల ఇలా తెలిపారు. "మరొక చోట ఇలా తెలిపారు. యతులూ సుహుఫా ముతహ్హరత ం ఫీహా కుతుబున్ ఖయ్యిమతున్ (బయ్యినతు 3-4) అనగా వారిపై సత్యము మరియు వివేకములతో కూడిన గ్రంథమును చదివి వినిపించడం జరుగుతుంది. వ్యాకరణంను సరైన విధానంలో, గుణవంతముగా అమర్చడం ఎంత కష్టమో వ్యాకరణం తెలిసిన వారికి బాగుగా తెలుసు. ఆపై ఇంతటి ప్రభావ వంతమైన, ఆకర్షితమైన బోధనలతో దుర్గుణాలను దూరం చేసి చూపడం, వాటి స్థానంలో ఉన్నత సుగుణాలను అలవర్చడం సాధారణ విషయం కాదు. అరబ్‌ల స్థితి గతులు ఏవరికి తెలియనివి కావు. వారు అన్ని రకాల తప్పులు, చెడులతో నిండి యున్నారు. శతబ్ధాలుగా వారి స్థితి గతులు రోజు రోజుకు దిగజారుతూనే ఉన్నాయి. అయినా కూడ హుజూర్ (స) సాన్నిహిత్యం, శుభములలో ఉన్నటు వంటి శక్తి వలన 23 సంవత్సరాలలోనే ఆ దేశ తలరాత మారిపోయింది. ఇది ఆ బోధనల ప్రభావమే. " మరల ఇలా తెలిపారు. ఖుర్‌ఆన్ షరీఫ్‌కు చెందిన ఒక చిన్న పాటి అధ్యాయంను తీసుకొని చూసిన కూడ అందులో ఎంతటి సరళత, మాధుర్యం, ఆయా బోధనల ఔనత్యం, విశిష్టత ఎంతగా నిండి ఉన్నదో అర్థమవు తుంది. ఇఖ్లాస్ అధ్యాయమునే చూడండి. ఏకేశ్వరత్వమునకు చెందిన అన్ని రకాల స్థాయిలను గూర్చి ఎంతో చక్కగా వివరించడం జరిగింది. " చిన్నచిన్న ఆధ్యాయాలే అయినా కూడ ఏకేశ్వరత్వంనకు చెందిన ఆంశంను సంక్షిప్తముగా అర్థవంతముగా వివరించింది. " అన్ని రకాల అన్యారాధనలను ఖండించింది. అదే విధముగా ఫాతిహా అధ్యాయమును తీసుకొని చూసిన కూడ అద్భుతం కనిపిస్తుంది. చిన్న అధ్యాయమే అందులో 7 సూక్తులున్నాయి. కాని నిజానికి చూసినచో ఖుర్‌ఆన్ కరీం యొక్క సారాంశం మొత్తం, నైపుణ్యం, విషయ సూచికగా కనిపిస్తుంది. అంతేగాకా అందులో అల్లాహ్ తాలా యొక్క ఉనికి, సుగుణాలు, దుఆల ఆవశ్యకత, దుఆలు ఆమోదించబడుటకు కావలసిన మార్గాలు, విధానాలు, ప్రయోజనాలు, దుఆలు చేయుటకు కావలసిన శ్రద్ధను గూర్చి, నష్టాన్ని కల్గించు మార్గాలను గూర్చి కాపాడబడుటకు తగిన మార్గదర్శకాలు అన్నింటిని నేర్పించడం జరిగింది. ఈ అధ్యాయంలోనే ప్రపంచంలోని అన్ని అసత్య మతాల ఖండన కూడ గలదు. " ఈ చిన్నపాటి ఫాతిహా అధ్యాయణంలోనే ఈ విషయాలన్నియు పొందుపర్చ బడ్డాయి. "అన్ని ధార్మిక గ్రంథాలను, మతాలను అనుసరించు వారిని చూసినచో వారు ఇతర మతస్థుల చెడులను, లోపాలను ఎత్తి చూపుతుంటారు. ఇతర మతస్థుల బోధనలపై ఆరోపణలు చేస్తుంటారు. కాని ఆయా లోపాలను , తప్పిదాలను చూపుతూ ఏ మతస్థుడు కూడ అందుకు తగిన పరిష్కారాన్ని, అంతకంటే ఉత్తమమైన బోధనలను చూపించలేడు. ఒకవేళ నేను ఫలాన చెడు అలవాట్ల నుండి కాపాడుకోవాలను కుంటున్నాను అందుకే వాటికి బదులుగా నేను మీకు ఈ ఉన్నతమైన బోధనలను నేర్పిస్తున్నాను అని ఏ మతస్థుడు చెప్పలేడు. ఈ ప్రత్యేకత కేవలం ఖుర్‌ఆన్ షరీఫ్ ఒక్కదానికే ఉన్నది. ఇతర మతాల తప్పిదాలను ఎత్తిచూపుతూ, వారి అసంబద్ధ బోధనల లోపాలను చూపుతూ అక్కడ వారికి సరైన , సత్యమైన బోధనలను అందిస్తుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 46-48, ఎడిషన్ 1984)

ఈ సౌందర్యతను నేటి పేరుగాంచిన విద్యావంతులు కూడ ఖండించలేరు. అనేక సందర్భాలలో నేను చూశాను. అన్యుల ముందు ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించి ఏదేని సమస్యకు పరిష్కారంను చూపినచో వారు తప్పకుండా దానిని ఆమోదిస్తారు. ఖుర్‌ఆన్ కరీం విశిష్టతలు గూర్చి తెల్పుచూ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఖుర్‌ఆన్ చాలా సులువుగా అర్థం చేసుకోగల దైవ గ్రంథం. హుజూర్ (అ) ఇలా తెలిపారు. " కొందరు మూర్ఖులు మేము ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకోలేక పోతున్నాము. అందుకే మేము ఆ గ్రంథం వైపు శ్రద్దను చూపలేక పోతున్నాము, చాలా కష్టమవుతుంది అని పలుకుతుంటారు. ఇది వారి తప్పిదము. " ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకోవడం చాలా కష్టమని సాకును చూపుతారు. మేము అర్థం చేసుకోలేక పోతున్నాము. అందుకే శ్రద్ధ చూపవలసిన అవసరం లేదు. అందుకే కేవలం చదివనిచో సరిపోతుంది అని అంటారు. మరల ఇలా తెలపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్ సిద్ధాంత పరమైన ఆంశాలను ఎంతో వివరణాత్మకముగా బోధించింది. ఆ వివరణా వర్ణనాతీతం. అధ్భుతం. ఆయా అధారాలు

మనస్సును ప్రభావితం చేస్తుంటాయి. " సిద్ధాంత పరమైన అంశాలను చాలా స్పష్టముగా వివరించడం జరిగింది. మరల ఇలా తెలిపారు. " ఈ ఖుర్‌ఆన్ ఎంతటి సరళత్వమును, అర్థవంతమును కల్గియున్నదనగా అరబ్‌కు చెందిన ఆటవిక జాతుల వారు, అజ్ఞానులకు కూడ చాలా సులువుగా అర్థమవునట్లు బోధించింది. అలాంటప్పుడు మరి ఇప్పుడు ఎందుకు అర్థం చేసుకోలేక పోతున్నారు. "

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 228 ఎడిషన్ 1984).

ఆ నిరక్షరాసులు, గ్రామీణ ప్రజలు, పూర్తిగా మూర్ఖత్వంలో ఉన్నవారు. ఒక విధముగా చెప్పదలచినచో మానవులా? అని పించే విధముగా ఉన్నవారు. అలాంటి వారిని దైవజనులుగా తీర్చిదిద్దారు. ఒకవేళ వారికి అర్థమైనచో ఇప్పుడు మీకు ఎందుకు అర్థం కావడంలేదు. పైగా మీలో అధికులు అక్షరాస్యులు.

మరల ఇలా తెలిపారు. "సూటిగా, సత్యముగా, సాధారణ భాషలో ఖుర్‌ఆన్ షరీఫ్ ఉన్నది. అందులో ఎలాంటి సమస్యాత్మక అంశాలు లేవు. ఒక చక్కటి సన్మార్గము గలదు. అల్లాహ్ తాలాయే మనకు ఆ మార్గమును చూపించాడు. కావున ప్రజలు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను చాలా శ్రద్ధతో చదవవలెను. అందులో పేర్కొనబడిన పాటించు ఆదేశాలు, పాటించకూడని ఆదేశాలను వేరు వేరు చేసి చూడండి. " ఇవి ఇతరులకు తెలియజేసేవి, ఆచరించేవి. కావున వాటిని గూర్చి తెలుసుకోండి. ఏయే ఏయే పనులను నివారించడం జరిగిందో చూడండి. "వాటికి అనుగుణముగా నడుచుకుంటూ ఉండండి. ఆ నడవడికయే మిమ్ములను మీ దేవునికి ప్రీతి పాత్రులను చేయును. "

చాలా సులువైన విధానం. పాటించవలసిన ఆదేశాలను, మీకు బయటికి కనబడేలా ఉన్న ఆదేశాలను ఆచరించి చూడండి. ఏయే ఏయే పనులను చేయకూడదని మిమ్ములను అడ్డుకోవడం జరిగిందో వాటి నుండి దూరంగా ఉండండి. ఫలితముగా అల్లాహ్ తాలా సంతోషిస్తాడు.

"మిగిలిన లాజిక్ మరియు సూఫీలు పేర్కొన్న విధానాల వలన అనేక మంది ప్రజలు తికమకపడుతున్నారు. ఎందుకనగా వాటిలో సమస్యాత్మకత ఉన్నది. " లాజిక్ మరియు సూఫీల వెనకాల నడవకుము. వారు చాలా కఠినమైన విధానాలను రూపొందించారు. చాలా క్లిష్టమైన విధానంలో వారు ఖుర్‌ఆన్ ను ప్రజల ముందుకు తీసుకవచ్చారు. వాటి వలన ప్రజలు తికమక పడుతున్నారు. వాటిని అర్థం చేసుకోలే పోతున్నారు. కావున ఒకవేళ ప్రపంచంలో ప్రజలకు ఏదైన సమస్య ఎదురైనచో అది లాజిక్ మరియు సూఫీల విధానాల వలన. లేదా ప్రముఖ ఉలమాల వలన. మరల ఇలా తెలిపారు. " ఒక వ్యక్తి వారు చాలా మంచివారు అనే భావనను మనం కల్గియున్నాము. కావున వారు సదుద్దేశంతో ఒక విషయాన్ని రాసిపెట్టారు. నిజానికి అది సరికాదు. వారు షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని గారు పరిపూర్ణులు కారు అని వ్రాసారు. ఎందుకనగా వారిపై పూర్తిగా దైవవాణి అవతరించేదికాదు. అప్పుడప్పుడు మాత్రమే అవతరించేది. " అనగా అల్లాహ్ తాలా నుండి వారిపై దైవవాణి అవతరించేది కాదు. కాని వారి దుఆలు మాత్రము స్వీకరించబడేవి. " ఈకారణం వలనే వారు చాలా మహత్యములను ప్రదర్శించి చూపారు. ఒకవేళ దైవవాణి పూర్తిగా అవతరించినచో వారి నుండి ఈ మహత్యములు ప్రదర్శింపబడేవి కావు. " ఈ మాటలు ఆ వ్యక్తి వెల్లడించారు. మరల ఇలా తెలిపారు. " ఈ వాక్యములో ఖుర్‌ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడంలో వారు ఎదుర్కొంటున్న సమస్య స్పష్టముగా తెలుస్తుంది. అతని వాక్యము ఖుర్‌ఆన్ మరియు అహాదీస్‌లకు పూర్తి భిన్నముగా ఉన్నది. నిజానికి షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రహ్మ అల్లాహ్ తాలా యొక్క పరిపూర్ణ దాసులలో ఒకరు. ఒకవేళ వారిపై ఇలా వారి మహత్యములపై ఆరోపణలు చేసినచో ఈ ఆరోపణలు అన్నియు మిగిలిన ప్రవక్తలకు కూడ వర్తించును. " కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, వారిని గూర్చి వారిని అభిమానించే వారిలో కొందరు వారి మహత్యముల విషయంలో అతిగా పొగడ్తలు చేశారు. వాటిపై తమ ఆలోచనలను అనుబంధాలుగా వ్రాసారు. వారిని గూర్చి ఇలా వ్రాయడం పొరపాటు. ఆ మహత్యములను వారు చూపించారు. అవి కూడ సృష్టి ధర్మము మరియు ధర్మశాస్త్రమునకు లోబడిన మహత్యములు మాత్రమే. ప్రవక్తలు కూడ అలా చూపిస్తుంటారు. కావున వారు కూడ ఆ శుభముల వలన చూపించారు. మరల ఇలా తెలిపారు. " ఇది ఆ సూఫీల తప్పిదము. తప్పుడు విధానాలను వారు అనుసరించడం వలన ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. వాటిని ఖుర్‌ఆన్ మరియు అహాదీసులు ఎక్కడ కూడ బలపర్చడం లేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 5-6, ఎడిషన్ 1984)

ఒక వర్గము వారు ఆయా మహత్యములను పూర్తిగా వ్యతిరేకిస్తుంది. మరొక వర్గము వారు ఆయా మహత్యములను గూర్చి అతిగా వ్రాసుకోవడం జరిగింది. ఈ క్రమంలో వారు హద్దులన్నింటిని మీరిపోయారు. వారిని వ్యతిరేకించువారు సూఫీల వలన వ్యతిరేకిస్తున్నారు. వారిని ఆమోదించువారు ఇతరుల అతిశయోక్తికరమైన రచనల వలన ఆమోదిస్తున్నారు. అందుకే ఇలాంటి విషయాలపై ఎల్లప్పుడు ఆలోచిస్తూ ఉండాలి. వాటిని సృష్టి ధర్మము మరియు ధర్మశాస్త్రము మరియు ప్రవక్త మహత్యములకు అనుగుణముగానే భావించుము. ప్రవక్తలను మించి మరెవరు కూడ మహత్యములను ప్రదర్శించరు.

ఖుర్‌ఆన్ కరీం నిజమైన అల్లాహ్‌తాలాను ప్రవేశపెడుతుంది. ఈ విషయాన్ని గూర్చి హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " దేవునికి కృతజ్ఞతలు. లోపాలు ఉన్నటు వంటి దేవున్ని ఖుర్‌ఆన్ షరీఫ్ ప్రపంచానికి పరిచయం చేయలేదు. అనగా అతడు ఆత్మలకు యజమాని కాడు, అణువులకు యజమాని కాడు, మోక్షాన్ని ప్రదర్శించలేడు. మరెవ్వరి ప్రాయశ్చిత్తమును స్వీకరించలేడు. నిజానికి ఖుర్‌ఆన్ షరీఫ్ ప్రకారంగా చూసినచో మనం మన సృష్టికర్త, యజమాని, మన సకల సిరి సంపదలకు అధిపతి, కరుణామయుడు, దయాళువు, ప్రళయదినపు న్యాయాధిపతి అయినా అల్లాహ్‌ను విశ్వసించువారము. ఈ విషయంలో అనగా అతడు మనకు ఒక గొప్ప గ్రంథాన్ని, అది కూడ అల్లాహ్ యొక్క సరైన సుగుణాలను తెల్పునట్టివి గ్రంథమునకు మనకు అనుగ్రహించాడు. కావున విశ్వాసులు అల్లాహుకు కృతజ్ఞతలు తెల్పవలెను. ఇది అల్లాహ్ తాలా మనకు అందించిన ఒక గొప్ప వరము. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 98, ఎడిషన్ 1984)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విజ్ఞానం మరియు వివేకం మరియు ఖుర్‌ఆన్ కరీం ప్రత్యేకతలు మరియు గొప్ప దనము, ఖ్యాతి చెందిన మరికొన్ని విషయాలను ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో ప్రస్తావించబడును. ఇప్పుడు ఈ అంశాన్ని ఇంతటితోనే ముగిస్తున్నాను.

---

హజ్రత్ (స.అ.స) ప్రతి ముసల్మానుకు ఇలా ఉపదేశించిరి. ఓ ముసల్మానులారా మీరు మీ ఇస్లాం, విశ్వాసాన్ని రక్షించుకోవాలన్నచో జమాత్, ఇమామ్‌తో కలిసి ఉండవలెను. లేనిచో ఇస్లాం వ్యతిరేకుల కుట్రలు, పన్నాగాలు మిమ్ము ఆధ్యాత్మికంగానూ, భౌతికంగానూ తునాతునకలు చేయును. కావున హజ్రత్ ఇమామ్ మెహ్దీ (అ.స) ఇట్లు ప్రకటించిరి. "నేను ఈ కాలపు ఆశయ స్థానానాన్ని నన్ను చేరువారు దొంగల, దోపిడీదారుల, క్రూర మృగాలతో రక్షించబడుదురు. నా ఆశయానికి చేరని వారికి ప్రతీచోట మరణమే పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు" (రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 34).

సయ్యద్‌నా ముహమ్మద్ ముస్తఫా (స.అ.స)ను ప్రేమించి అనుసరించాలను కోరికగల ప్రతి ముసల్మాను హుజూర్ (స) ఆజ్ఞ ప్రకారం ప్రస్తుత కాలములో "అల్‌ఖులఫాఉ రాషిదీన్ అల్‌మెహ్దీయ్యీన్" బైఅత్ చేయాలి. ఎందుకనగా రసూల్ కరీం (స.అ.స) ఇట్లు తెలిపిరి.

ఎవరి బైఅత్ చేయకుండానే మరణించు వాని మరణము దుష్ట మరణమగును.

సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) ఆజ్ఞను వారి సహాబాలు గ్రహించి వారి మరణానంతరం హజ్రత్ అబూబకర్ (ర.జి) హస్తముపై బైఅత్ చేసిరి. ముహమ్మద్ (స.అ.స) బైఅత్ చేసిన తరువాత మళ్ళీ హజ్రత్ అబూబకర్ (ర.జి) హస్తముపై బైఅత్ చేయవలసిన అవసరం ఏమున్నదను ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమగును.

దీని సమాధానమేమనగా - వారు రసూలుల్లాహ్ (స.అ.స) పై హదీసును విని ఉన్నారు. అందువల్లే వారు ఖిలాఫత్ బైఅత్ చేయుట తప్పనిసరి, అనివార్యమని భావించిరి. నేడు కూడా కొందరు అవివేకులు మేము ముసల్మానులము. మాకు బైఅత్ చేయవలసిన అవసరం ఏమిటని అంటారు. అలాంటివారు రసూల్ (స.అ.స) పై హదీసును గమనించమనవి.

నేడు ఇస్లామియ అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థే ముసల్మానుల సర్వ ఆందోళనల, ఇబ్బందుల నివారిణి ఈ అల్లాహ్ త్రాడే ముసల్మానులను "బున్‌యాన్ మర్‌సూస్"గా చేయును. ఇది తప్ప ఏ సంస్థ, ఆధారము జామియా అరబియా ముసల్మానులను ఏకం చేయలేదు. ముసల్మానులను ఈ డాలే దజ్జాల్ పన్నాగముల, యాజూజ్ మాజూజ్ కుట్రల, ఉపాయముల నుండి రక్షిస్తుంది. ఎందుకనగా సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) ఇట్లు సెలవిచ్చిరి- "" అనగా ! ఇమామ్ డాల్ వంటి వారు. వారి వెనుక ఉండి శత్రువును ఎదుర్కొనవచ్చును.

ముసల్మానులు డాలు లేకుండానే శత్రువుల దాడుల నుండి తమను తాము రక్షించుకొనుట సాధ్యము కాదు. ఏ ఉమ్మత్‌నైతే ముహమ్మద్ (స.అ.స) ఇలా ఆజ్ఞాపించారో "మీరు ప్రయాణములో ముగ్గురున్నచో ఒకరిని అమీర్‌గా ఎన్నుకొనుము. ముసల్మానులు ఈ ఒక్క ఉప దేశాన్నే గ్రహించినచో ఖిలాఫత్ ప్రాముఖ్యత, విధేయత అర్థమగును.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 22-29 JUN 2023 Issue No. 25-26.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఇస్లాం ప్రపంచ సంక్షోభము మరియు అహ్మదియ్య ఖిలాఫత్ అనుగ్రహములు

నా ఉపన్యాసమేమనగా “ఇస్లాం ప్రపంచ సంక్షోభం మరియు అహ్మదియ్య ఖిలాఫత్ అనుగ్రహములు”. మీరు విన్న ఖుర్ఆన్ మజీద్ ఆయత్‌లో అల్లాహ్ తాలా విశ్వాసులనుద్దేశించి ఇట్లు సెలవిచ్చెను. “మీరందరూ అల్లాహ్ త్రాడును దృఢంగా పట్టుకొనుడి. మీ మధ్య విబేధములు ఉండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకము చేసుకొనుడి. మీరు పరస్పరం శత్రువులుగా ఉన్నప్పుడు అతడు మీ హృదయాలను ఏకం చేసెను. తద్వారా మీరు సహోదరులైనారు. అగ్ని గుండం అంచున నిలిచి ఉన్నప్పుడు అతడు మిమ్ములను రక్షించెను”. అల్లాహ్ త్రాడు, ఉపకారమనగా ప్రవకృత్త్వము, ఖిలాఫత్ (ఉత్తరాధికారము) హృదయాలను ఏకం చేయు అల్లాహ్ త్రాడు, ఉపకారము ఇదే. వీటిని విశ్వసించువారినే అగ్నిలో పడకుండా రక్షిస్తుంది.

అల్లాహ్ తాలా తన వాగ్ధానం ప్రకారం హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ (అ.స)ను మసీహ్ మెహ్దీగా పంపెను. వీరు 1406 హిజ్రీ సం.లో జమాత్ అహ్మదియ్యను స్థాపించిరి. ఇప్పటి వరకు లక్షల మంది వీరి (అ), వీరి ఖలీఫాల హస్తంపై బైఅత్ చేసి అహ్మదియ్య జమాత్‌లో చేరిరి. వారందరూ అల్లాహ్ త్రాడును పట్టుకొనుట వల్ల అగ్ని నుండి రక్షింపబడ్డారు. కాని ముసల్మానులలో అధికులు నేటికి ఈ వరము నుండి దూరముగానే ఉన్నారు. హజ్రత్ ఇమామ్ మహ్దీ (అ.స), ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ (అ.యు.త) బైఅత్ చేయకుండానే ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతామని వీరు భావిస్తున్నారు. ఇది వారి దురాలోచన. ఒక దప్పిగొన్న వాని దాహం తీర్చేది నీరు అని అల్లాహ్ తాలా తెల్పెను. ఎవరైనా నీరు త్రాగకుండానే తన దాహం తీరిపోతుందనుకుంటే అది వారి అజ్ఞానం అగును. ఇదేవిధంగా అల్లాహ్ తాలా ముసల్మానులను ఈ ఆపదల, కష్టముల నుండి రక్షించుటకు ఖిలాఫత్‌ను స్థాపించెను. వారు ఈ వ్యవస్థతో ఏకం కానంత వరకు వారు ఆపదల నుండి బయట పడలేరు.

ముసల్మాను దేశాలను ఒక్కసారి పరిశీలించినచో వారి దీనావస్థ కంట తడిపెట్టించును. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయాల నిలయమైన ఇరాక్ గత 22 సం.లుగా అంతర బాహ్య కుట్రలలో చిక్కుకొని లక్షల మంది ముస్లింలు మరణించి, అనేకమంది వికలాంగులైరి. అమెరికా సైన్యాలు వెళ్ళిపోయిన తరువాత షియా, సున్నీ వర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఇది ఎప్పుడు ఆగుతుందో కూడా తెలియని పరిస్థితి. ఇరాక్ ప్రక్కనే షామ్ దేశం కలదు. సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) ఈ దేశానికి వలస వెళ్ళదలచిరి. ఈ దేశం కూడా గత 3-4 సం.ల నుండి అంతర్గత పోరులో చిక్కుకున్నది. ఒక వర్గం అధికారం చెలాయించాలని చూస్తే మరొకరు వారిని దించి స్వయంగా అధికారాన్ని వశపరచుకోవాలనుకుంటున్నారు. ఇరువైపుల జరుగుతున్న దౌర్జన్య కాండలో లక్షలమంది ముసల్మానులు నలిగిపోతున్నారు. ఇరువర్గాల వాయుసేనలు తిరుగుబాటుదారులను మట్టిగొట్టే ముసుగులో అభంశుభం తెలియని పౌరులపై విషబాంబులను ప్రయోగిస్తున్నాయి. మరోవైపు కూడా ఇటువంటి ఆయుధాలనే వాడుటవల్ల అమాయక పిల్లల, వృద్ధుల, స్త్రీల మృతదేహాలతో వీధులు నిండిపోతున్నాయి. 30 లక్షల మంది స్వదేశం వదిలి పక్క దేశంలో ఆశ్రయం పొందుతున్నారు.

ఒక కుట్రలో భాగంగా “దౌలత్ ఇస్లామియా ఇరాన్ వ షామ్” స్థాపించబడింది. వారు ఒక ఖలీఫాను కూడా ఎన్నుకున్నారు. ముసల్మానుల మృతదేహాలపై ఈ ఖిలాఫత్ స్థాపించబడింది. అల్లాహ్ తాలా తన ఖిలాఫత్ చిహ్నం ఇదని తెల్పెను. *(వలయుబద్దిలన్నహుమ్ మిన్‌బఅది ఖౌఫిహిమ్ అమ్‌నా - నూర్ 56)”* అది వారి భయానక స్థితిని శాంతి స్థితిగా మార్చును. కాని ఈ ఉచిత ఖిలాఫత్ శాంతిని భయానక స్థితిగా మార్చింది. ఇదే దీని అసత్యానికి నిదర్శనము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ నస్రహుల్లాహు నస్రన్ అజీజ ఈ ఉచిత ఖిలాఫత్‌ను ప్రస్తావిస్తూ ఇట్లు తెలిపిరి - “ఖిలాఫత్ ఖిలాఫత్ అని నినదించు ఇటువంటి వారికి అల్లాహ్ తాలా ఖిలాఫత్ ఇచ్చి తన ప్రతినిధిగా ఎన్నుకొనునా ? దయామయుడైన ఖుదా క్రూరులకు, దౌర్జన్యపరులకు సహాయం చేయునా ? ఎన్నటికి చేయడు. ముహమ్మద్ (స) భవిష్యవాణుల ప్రకారం ఖిలాఫత్ మసీహ్ మౌవూద్ ద్వారా అల్లాహ్ సహాయ సహకారాలతో కొనసాగవలసి ఉండెను. ఇది తప్ప ఖిలాఫత్ ప్రతి నినాదము ధర్మం పేరుతో ప్రాపంచిక లాభాన్ని పొంది అధికారాన్ని వశపరచుకొను కుట్రే అగును. ఇక్కడ గత జుమా ఒక టివి ఛానెల్‌కు ఇంటర్వ్యూలో ఏ ఖిలాఫత్ ప్రారంభమగునని మీరు భావిస్తున్నారో అది (నిజమైన) ఖిలాఫత్ కాదని నేను వారికి తెలిపినాను. ఖిలాఫత్ ప్రారంభమైనది. అది హింసతో కాక అల్లాహ్ సహాయంతో నడుచును. ముస్లిం జాతి దీనిని గ్రహించి వీరి మధ్య గల బేధాభిప్రాయాలను దూరము చేసుకున్నచో వారికే ఉత్తమము”

(ఖుత్‌బా జుమా 4 జూలై 2014).

వీటి తర్వాత మిసర్ ఇస్లాం విద్యకు పెట్టింది పేరు. ఇది కూడా గత కొన్ని సంవత్సరాలుగా అంతర్యుద్ధాలలో నలుగుతున్నది. అధికారంలో ఉన్న ఒక అధికారిని తొలగించుటకు అనేకమంది ప్రాణాలు వదిలినారు. మరొక అధ్యక్షుడ్ని ఎన్నుకుని వారు అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే గద్దె దించి జైలుకు పంపినారు. నేడు ఇక్కడ ఒక సైనికాధ్యక్షుడు అధికారంలో కలడు. పూర్వ, ప్రస్తుత అధ్యక్షుల మద్ధతుదారుల మధ్య నిత్యం దాడులు జరుగుతున్నాయి. వేలమంది ముస్లింలు హత్యచేయబడుతున్నారు. ఈ రాక్షస చర్యలే యొమన్, బెహ్రాయిన్, ఆఫ్ఘనిస్తాన్, పాలస్తీనా, లెబనాన్‌లలోనూ కొనసాగుతున్నాయి.

శ్రోతలారా ! విచారమేమనగా - ముసల్మాన్ దేశాలలో గొప్ప గొప్ప సంస్థలు కలవు. ఉదా : (ఒఐసి) ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌లో 6 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. అలాగే రాబ్తా ఆలమ్ ఇస్లామి, జామిఅతుల్ దౌలుల్ అరబియాలు కలవు. ముసల్మాన్ దేశాల సంస్థలన్ని ఇరాక్, షామ్, మిసర్, యొమన్, పాలస్తీనా, లిబియాలలో వారి రక్తం పారుటను చూస్తున్నాయి. వీరికి షామ్ వీధులలో, రోడ్లపై ముసల్మానుల శవాల గుట్టలు కనిపిస్తున్నాయి. వారి తలలను వేరు చేసి మంటలలో పడేసి శిరస్సులతో వివిధ ఆటలాడుతున్నారు. అన్ని చూస్తూ కూడా ఈ దేశాల నాయకులకు ఆందోళనకారుల్ని అదుపు చేసే శక్తి లేదు. ఈ చర్యని ఖండించడం లేదా విచారం వ్యక్తం చేయడం తప్ప ఇంకేమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. అంతర్గత ఈర్ష్య ద్వేషాలు శత్రుత్వము వారిని అంతర్జాతీయ రాజకీయాలలో విలువ లేకుండా చేశాయి. కాని యూరోపియన్ యూనియన్‌లో కేవలం 28 దేశాలే ఉన్నప్పటికీ అంతర్జాతీయ రాజకీయాలలో తమ ఇష్టాన్ని అమలుపర్చు సామర్ధ్యాన్ని కలిగియున్నారు.

పంజాబ్ గ్రామాలలో ఒక కథ కలదు. ఒక వృద్ధుడికి తొమ్మిది మంది కొడుకులు ఉండేవారు. ఆ వృద్ధుడు తన మరణం సమీపిస్తున్నదని గ్రహించి తొమ్మిది కర్రలను తెప్పించి వాటిని ఒక త్రాడుతో గట్టిగా కట్టి తన కొడుకులను ఒకొక్కరిని పిలిచి ఆ కట్టెల మోపును విరవమన్నాడు. ప్రతీ ఒక్కరూ విరుచుటకు ప్రయత్నించి విఫలమైరి. ఆ తర్వాత ఆ తండ్రి కట్లు విప్పి ఒకొక్కరికి ఒకొక్క కర్రను ఇచ్చి విరవమన్నాడు. వారందరూ ఒక్క క్షణములోనే విరిసిరి.

ఈ కథలో ముసల్మానులకు ఓ గొప్ప పాఠము కలదు. వారు ఖిలాఫత్‌కు విధేయులుగా, ఖిలాఫత్ అనుగ్రహ తాడుతో తమను బంధించుకున్నంత వరకు ప్రపంచపు ఏ శక్తి వారికి నష్టం కలిగించిలేక పోయింది. కాని ఎప్పుడైతే ఖిలాఫత్ బంధము నుండి విముక్తులైనారో ప్రపంచ శక్తులు వారిని నాశనం చేశాయి. సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) దీనినే ఒక హదీసులో తెలిపిరి. “డాల్ వెనుక ఉన్నంతకాలం రక్షణలో ఉంటారు. లేదంటే ప్రపంచ కుట్రలు మిమ్ము తునాతునకలు చేయును.

సాధారణ ముస్లిం ఈ పరిస్థితులను గమనించినప్పుడు ఈ దీనావస్థ నుండి బయటపడు మార్గమేమిటని ఆలోచించును. ఇలా ఆలోచించు ముసల్మానులకు తెలుపునది ఏమనగా ఖురాన్ మజీద్‌లో పేర్కొన్న అల్లాహ్ వరము, త్రాడును దృఢంగా పట్టుకోవాలి. హజ్రత్ ఇమామ్ మెహ్దీ (అ.స) ఖలీఫా బైఅత్ చేసి అల్లాహ్ త్రాడును అందుకోవాలి. ఖిలాఫత్‌తో ఏకమై సంపూర్ణ విధేయత చూపాలి. దీనినే సయ్యద్‌నా ముహమ్మద్ (స) హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (ర.జి) ద్వారా ముసల్మానులకు ఉపదేశించెను.

ముసల్మానుల జమాత్, వారి ఇమామ్‌తో కలిసి ఉండుము. హుజైఫా ఇట్లు అడిగెను. ఓ అల్లాహ్ ప్రవక్తా వారి జమాత్, ఇమామ్ లేకున్నచో ? ఇట్లు తెలిపిరి. వారి వర్గములతో దూరముండుము. ఏదైనా చెట్టు వేళ్ళను తింటూ ఆ స్థితిలోనే మరణం ఆసన్నమైననూ సమ్మతమే.

(11వ పేజిలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz